

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఆడబిడ్డల కోసం 'కలలకు రెక్కలు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఆర్థిక పరిస్థితులు అనుకూలించని ఆడబిడ్డల కోసం సరికొత్త కార్యక్రమం తీసుకొస్తున్నాం. కలలకు రెక్కలు పథకాన్ని మన ప్రభుత్వంలో అమలుచేస్తాం. ఇంటర్ విద్యను పూర్తి చేసుకున్న ఆడబిడ్డలపై చదువుల కోసం రుణాలు తీసుకుంటే ప్రభుత్వమే పూచీకత్తుగా ఉంటుంది. కోర్సు కాలానికి ఋణంపై వడ్డీ కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఈ పథకంలో మీ పేరును kalalakurekkalu.com ద్వారా నమోదు చేసుకోవాలి.

- నారా చంద్రబాబునాయుడు

బాబాయి హత్యలో నిజాలు బయటకొస్తాయని జగన్ భయం - అచ్చెన్నాయుడు 4

మేనిఫెస్టో పేరుతో మరో మోసానికి సిద్ధమైన జగన్ - ఆలపాటి 4

ఐఎంజీపై అర్థరహిత ఆరోపణలు - పట్టాభి 6

తెదేపా- జనసేన - బీజేపీల

# పొత్తు ఖరారు

- మూడు పార్టీల సంయుక్త ప్రకటన
- సీట్ల పంపిణీ వివరాలు రెండు రోజుల్లో
- దేశ ప్రగతి, రాష్ట్ర, ప్రజల ఉన్నతి కోసమే పొత్తు
- బీజేపీ, తెదేపాలు గతంలోనూ కలిసి పనిచేశాయి

త్వరలో రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు విషయంలో నెలకొన్న ఉత్కంఠకు శనివారం నాడు తెరపడింది. తెలుగుదేశం, జనసేనలతో బీజేపీ పొత్తును ఖరారుచేస్తూ మూడు పార్టీల అగ్ర నాయకులు..జెపీ నడ్డా, నారా చంద్రబాబునాయుడు,పవన్‌కల్యాణ్ పేర్లతో నిన్న సాయంత్రం ఒక సంయుక్త ప్రకటన ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయం నుంచి విడుదలైంది.

దేశ ప్రగతికోసం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రజల ఉన్నతి కోసం త్వరలో రాష్ట్రంలో జరగనున్న లోక్‌సభ, శాసన సభ ఎన్నికల్లో ఈమూడు పార్టీలు కలసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటనలో తెలిపారు. దేశప్రధాని నరేంద్రమోదీ ప్రగతిశీల, దార్శనికతతో కూడిన నాయకత్వంలో ఈ మేరకు కూటమిగా ఏర్పడినట్లు వివరించారు. ప్రధాని మోదీ గతపదేళ్లుగా దేశ అభి వృద్ధికోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారని,

- మిగతా 2లో...

పొత్తుపొడుపునకు కారణాలు..

# ప్రయోజనాలు



- ప్రధాని మోదీ, చంద్రబాబుల ఆలోచనల సారూప్యత
- పొత్తుతో రాష్ట్రంలో స్వేచ్ఛాయుత ఎన్నికలు
- రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు నాయకత్వ ఆవశ్యకత
- జగన్ రెడ్డి విధ్వంసక పాలన పట్ల ఆందోళన
- వికసిత భారతానికి నవ్యాంధ్ర ప్రగతి అనివార్యత
- కలిసి పనిచేసిన నేపథ్యం

- వివరాలు 2 పేజీలో..

56 కౌంట్‌డౌన్ కామెంట్రీ



రానున్న 20 రోజుల్లో విస్తృత ఎన్నికల ప్రచారానికి జగన్‌రెడ్డి సిద్ధమయ్యారు. రోజుకు 2 సభలు, రోడ్ షోలపై దృష్టిపెట్టారు. "నా కల.." పేరిట నేటినుంచి మేదరమెట్లలో అధికారికంగా ప్రచారం మొదలుకానుంది.

జనంమీద పడనున్నది
జగ'న్మోస గంగిరెద్దు!
స్టార్లూ, క్యాంపెయినర్లని
వగలమారి రంకెలేస్తు..!!

ప్రతిచోటా రెండు సభలు
మరో చోట రోడ్డు షోలు!
జనం చావుకొచ్చెనుగా..
తాడేపల్లి ప్రణాళికలు!!

'నా కల'లూ మీ కలలూ
సాగిద్దాం ఎన్ని'కలలు..!
నేటినుంచి జగన్నోట
తెప్ప తగులబెట్టు మాట..!?

'సిద్ధం' సన్నద్ధతంటు
ఫ్యానుమూక దరువిట్లా
గుండెలదిరి వణుకుతోంది
బాపట్లా.. మేదరమెట్ల!!

-మహాదేవ

# మూడు పార్టీల ఉమ్మడి సభకు మోదీ

- రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు
- సీట్లపై స్పష్టత వచ్చింది
- సీటురాని వాళ్లు నిరుత్సాహపడొద్దు
- పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు



- వివరాలు 3 పేజీలో..

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే: చంద్రబాబు

చంద్రబాబు, పవన్ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం: జేపీ నడ్డా

రాష్ట్ర అభివృద్ధి కోసమే పొత్తు: పవన్

రాష్ట్ర పునర్నిర్మాణం కూటమితోనే సాధ్యం: అచ్చెన్నాయుడు

ఇది రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే పొత్తు: లోకేష్

చంద్రబాబు దేశ ప్రజల మన్నన పొందిన నేత - అర్నబ్ గోస్వామి

- వివరాలు 3 పేజీలో..



పత్తికొండను ఉత్తికొండ చేసిన..

వన్ అండ్ ఓన్లీ..

# కంగాటి

- అవినీతి.. అరాచకం.. ఫ్యాక్షనిజం
- ఇసుక.. మద్యం.. భూకబ్జాలు..
- పర్ఫెక్ట్ ప్లాన్‌తో నేరాలు, ఘోరాలు
- ప్రతి పనికీ రేట్లు పెట్టిన ఎమ్మెల్యే

5

# పొత్తుపొడుపునకు కారణాలు.. ప్రయోజనాలు

ఉమ్మడి తెలుగు రాష్ట్రం విభజనతో నవ్యాంధ్ర ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తోంది. ఇది ఎంతో విలువైన సమయం. నిర్దిష్ట అభివృద్ధి వ్యూహాలు, ప్రణాళికలతో పాలన సాగివుంటే ఈపాటికే ప్రగతి సంకేతాలు స్పష్టంగా కనిపించివుండేవి... సగటు మానవుని జీవితం ఎంతో మెరుగై ఉండేది. కానీ.. నేటి నవ్యాంధ్రలో దీనికి పూర్తి భిన్నమైన స్థితి నెలకొంది. ఎగుడు దిగుడులతో సాగిన ఈ దశాబ్ద కాల పయనాన్ని గమనిస్తే ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని.. దానికోసం బీజేపీతో పొత్తు ప్రయోజనకరమని స్పష్టమౌతుంది.




### తొలి ఐదేళ్లు

2014లో ఏర్పడిన నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఎన్నికయ్యారు. పలు పరిమితులు, కష్టాల నేపథ్యంలో ఏర్పడిన కొత్త రాష్ట్రాన్ని ఆయనే సరైన మార్గంలో నడిపించగలరన్న నమ్మకంతో ప్రజలు 2014 ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతునిచ్చారు. అప్పటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన అనుభవమున్న చంద్రబాబు నవ్యాంధ్ర ప్రగతి కోసం సుదీర్ఘ చర్చలు, సంప్రదింపుల అనంతరం పటిష్టమైన ప్రణాళికలను రూపొందించారు. వాటి అమలు కోసం అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు.

ప్రపంచ వ్యాప్తంగా ఏదేశమైనా, రాష్ట్రమైనా త్వరగా అభివృద్ధి చెందాలంటే గ్రోత్ ఇంజన్ లా పనిచేసే రాజధాని నగరం అత్యవసరమనేది జగద్విదితం. ఈ మేరకు అన్నికోణాల నుంచి పరిశీలించి నవ్యాంధ్ర రాజధానిగా అమరావతి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వం ఏర్పాటు చేశాక అతి తక్కువ కాలంలోనే పనులు చేపట్టి ఫలితాలను చంద్రబాబు ప్రజలకు చూపి కొత్త రాజధాని పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని కల్పించారు.

రాజధాని నిర్మాణంతోపాటు భారీ ఎత్తున సాగునీటి పథకాలు, విద్యుత్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పన, బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలు, రైతులు, యువత, మహిళలు, పేదల సంక్షేమం కోసం పలు వినూత్న పథకాలుచేపట్టి అభివృద్ధి,సంక్షేమాలను సైకిల్‌కు రెండు కాళ్లలాగ పరిగణిస్తూ నవ్యాంధ్రను సమగ్రాభివృద్ధి దిశలో నడిపించారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు.

కొత్తరాష్ట్రంలో అమలైన నూతన రాజధాని ప్రాజెక్టు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశ, అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించాయి. చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో భారీ ఎత్తున దేశవిదేశాల నుంచి పెట్టుబడులు వచ్చాయి. పర్యవసానంగా.. చంద్రబాబు హయాంలో నవ్యాంధ్రకు ఒక బ్రాండ్ ఇమేజ్ వచ్చింది.

### కేంద్రం మద్దతు

2014 ఎన్నికల్లో తెలుగుదేశంతో పొత్తు పెట్టుకున్న భారతీయ జనతాపార్టీ రాష్ట్రంలో అధికారం పంచుకోవటంతోపాటు కేంద్రంలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జనసేన ఈకూటమికి మద్దతిచ్చింది. బీజేపీతో పొత్తు నవ్యాంధ్ర ప్రగతికి చంద్రబాబు విధానాల అమలులో బాగా తోడ్పడింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో రాష్ట్రానికి ఇచ్చిన పలు హామీల అమలులో కేంద్రం అండగా ఉండటంతో మంచి ఫలితాలు వచ్చాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో ఏర్పడిన అభిప్రాయ భేదాలతో తెదేపా కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం నుండి వైదొలగింది.

### నేటి దీనాంధ్ర

ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల వద్ద ప్రాథేయపడి 2019లో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక.. గత ఐదేళ్లుగా ఆయన చేసిన నిర్వాకాలతో చంద్రబాబు రూపకల్పన చేసిన నవ్యాంధ్ర నేడు దయనీయ స్థితిలో కూరుకుపోయింది. అప్పులు, అరాచకాలు, అవినీతి, అప్రజాస్వామిక ధోరణి, అనుభవ రాహిత్యం, అసమర్థ పాలన, అస్మదీయులకు పెద్దపీట వేయటం వంటి ధోరణులతో జగన్‌రెడ్డి నవ్యాంధ్రను విధ్వంసం చేశాడని రాష్ట్ర ప్రజలు, పరిశీలకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబు విధానాలను కొనసాగించివుంటే ఎంతో అభివృద్ధి చెందాల్సిన నవ్యాంధ్ర జగన్‌రెడ్డి దెబ్బతో ఓ పాతికేళ్లు వెనక్కి పోయిందని సర్వత్రా ఆందోళన వ్యక్తమౌతోంది. రాజధానిగా అమరావతికి మద్దతిచ్చిన జగన్‌రెడ్డి మాట తప్పి,మడమతిప్పి మూడు రాజధానుల పేరిట ఐదేళ్లుగా నాటకాలాడి చివరకు రాజధాని లేని రాష్ట్రం చేశాడు. ప్రజల్లో నైరాశ్యాన్ని నింపాడు. మౌలిక వసతుల రంగం కుదేలైంది. సాగునీటి ప్రాజెక్టులు ఎక్కడివక్కడ ఆగిపోయాయి. కొత్త పెట్టుబడులు రాకపోగా.. ఉన్న పరిశ్రమలు రాష్ట్రం వదలి పారిపోయాయి. సంక్షేమం సంక్షోభంలో పడింది. ప్రజాస్వామ్యం గాడి తప్పింది. వ్యక్తి స్వేచ్ఛ హరించబడింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారు జైళ్లపాలు అవుతున్నారు. అన్ని వర్గాల ప్రజలు జగన్‌రెడ్డి బాధితులయ్యారు. యువత నిర్వీర్యమైంది. వెరసి.. భవిష్యత్తు పట్ల ప్రజల్లో నమ్మకం సన్నగిల్లింది.

### పొత్తే పరిష్కార మార్గం

ఈ నేపథ్యంలోనే భారతీయ జనతా పార్టీ, తెలుగు దేశం, జనసేనలు ఎన్నికల పొత్తు పెట్టుకున్నాయి. ఇది అన్ని రకాలుగా కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి, నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు భారీ ఊరట కల్పించే పరిణామం.

జగన్‌రెడ్డి పాలనలో అధోగతి పాలైన నవ్యాంధ్ర పునర్నిర్మాణం రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో తప్పక ఏర్పడనున్న నూతన ప్రభుత్వం వల్లనే సాధ్యం కాదు. రాష్ట్రాల అభివృద్ధితో కూడిన దేశ ప్రగతిలో కేంద్ర ప్రభుత్వం ప్రముఖ పాత్ర వహిస్తుంది. పలు నూతన పథకాల రూపకల్పన, వాటి అమలుకు రాష్ట్రాలకు కేంద్ర నిధుల కేటాయింపు, వివిధ రాష్ట్రాల్లో పెట్టుబడులను ప్రోత్సహించటంలో కేంద్రం కీలక పాత్ర పోషిస్తుంది. కనుక కేంద్ర సాయం అవసరం.

త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడవసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది. ఈ ఎన్నికల్లో దాదాపు 400 లోక్‌సభ సీట్లు గెలవాలనే పట్టుదలతో బీజేపీ వ్యూహాలు అమలు చేస్తోంది. ఈదిశగా గతంలో ఎన్డీయేను వీడిన పార్టీలను తిరిగి ఎన్డీయే కూటమిలోకి ఆహ్వానించడంతో పాటు, బిజూ జనతాదళ్ వంటి పార్టీలతో పొత్తు కోసం బీజేపీ చర్యలు చేపట్టింది. తెదేపాకు బీజేపీ ఆహ్వానం పలికింది. తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఈ నేపథ్యంలో నవ్యాంధ్ర పునర్నిర్మాణం కోసం కేంద్ర సాయం అవసరాన్ని గుర్తించి బీజేపీతో పొత్తును ఆకాంక్షించారు. ఈ విధంగా దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ, తెదేపాలు మరోసారి చేయి కలిపాయి.

2018లో తెదేపా బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయేని వీడినా.. నేడు మరలా కలసి ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించటం.. నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు నాయకత్వం అవసరాన్ని బీజేపీ స్పష్టంగా గుర్తించిందనటానికి సంకేతం.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తికానున్న 2047నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దటానికి ప్రధానమంత్రి మోదీ ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు కూడా అదే విజన్‌తో దేశం ముందుకు సాగాలని పలుమార్లు బహిరంగంగా పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థమైన అమలు పట్ల అనుభవం, నిబద్ధత కలిగిన ఈ ఇద్దరు అగ్ర నాయకుల ఆలోచనల్లోని సారూప్యత దేశ, రాష్ట్ర ప్రయోజనాలకు ఎంతో మేలు చేస్తుంది. రానున్న ఐదేళ్లలో ఈ ఇద్దరు నాయకుల సమష్టి కృషి ఆంధ్రప్రదేశ్‌కు పలురకాలుగా మేలు చేసి.. నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి ఎంతో దోహదపడుతుందని పరిశీలకుల ఏకాభిప్రాయం.

### పొత్తుతో స్వేచ్ఛాయుత ఎన్నికలు

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పెత్తందారీ మానసికత, నియంతృత్వపు పోకడలతో రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తి కనుమరుగై వ్యక్తి స్వేచ్ఛకు, హక్కులకు తీవ్ర భంగం వాటిల్లింది. అన్నివర్గాల ప్రజలు నిత్యం భయంతో బతుకుతున్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, లోక్‌సభ, శాసన సభ స్థానాల ఉపఎన్నికల్లో జరిగిన అక్రమాలు రాష్ట్రంలో గతంలో ఏనాడు జరగలేదు. ప్రతిపక్షాల అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవటం, ఓటర్ లిస్టుల అక్రమాలు, హింసాత్మక చర్యలతో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయటం రాష్ట్ర ప్రజలు పలుమార్లు ప్రత్యక్షంగా చూసి, అనుభవించి ఉన్నారు.

తన నిర్వాకాలతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్న వాస్తవాన్ని గమనించిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో అన్ని అక్రమ మార్గాల ద్వారా అధికారాన్ని నిలబెట్టుకోవాలని పలు కుట్రలకు ప్రణాళికలు వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాలో భారీ ఎత్తున జరిగిన అక్రమాలు ఇందుకు తార్కాణం. ప్రతిపక్షాల ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగించుకోకుండా ఏ విధంగానైనా అడ్డుకోవటం మరో వ్యూహం. ఇందుకోసం పాలన, పోలీస్, ఎన్నికల నిర్వహణా వ్యవస్థలను దుర్వినియోగం చేయటానికి ముఖ్యమంత్రి నడుం కట్టారు.

వాస్తవం కాకపోయినప్పటికీ.. గత ఐదేళ్లుగా తానందించిన మద్దతుతో కేంద్ర ప్రభుత్వం తనకు అండగా ఉంటుందనే సందేశాన్ని పంపిరానున్న ఎన్నికల్లో వివిధ వ్యవస్థలను దుర్వినియోగం చేయటానికి ముఖ్యమంత్రి భారీ పన్నాగం పన్నారనే అభిప్రాయం ఇప్పటికే ప్రజల్లో బలంగా నెలకొంది. తెదేపా, జనసేన, బీజేపీ పొత్తుతో ఈ కుట్ర ఒక్క దెబ్బతో భగ్నమైందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. దీంతో.. ఎట్టి భయం లేకుండా ప్రజాస్వామ్య ప్రేమికులైన ప్రజలు తమ పవిత్రమైన ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించటం జరుగుతుందని,ఈ పరిణామం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అక్రమ ఆలోచనలకు తీవ్ర విఘాతమని పరిశీలకులు ముక్త కంఠంతో అంటున్నారు. ఇది రాష్ట్రానికి, ప్రజాస్వామ్యానికి శుభపరిణామమని వారి అభిప్రాయం.

---

## తెదేపా - జనసేన - బీజేపీల పొత్తు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో తెదేపా, జనసేనలతో చేతులు కలపటం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశయాలను సాకారం చేయటానికి సహకరిస్తుందని ముగ్గురు నాయకులు ప్రకటనలో తెలిపారు.

### *గతంలో బీజేపీ, తెదేపాల పొత్తు*

బీజేపీ,తెదేపాల పాత పొత్తును గుర్తు చేస్తూ.. 1996లో ఎన్డీయేలో చేరిన తెదేపా అటల్ బిహారీ వాజ్‌పేయి, నరేంద్ర మోదీ ప్రభుత్వాలలో బీజేపీతో కలిసి సమష్టిగా కృషి చేసి మంచి ఫలితాలను సాధించిందని వివరించారు. 2014 ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పనిచేయటాన్ని, జనసేన పార్టీ మద్దతు ఇవ్వటాన్ని గుర్తు చేసుకున్నారు.

### *సీట్ల పంపిణీ వివరాలు త్వరలో*

సీట్ల పంపిణీ గురించి ఒకటి, రెండు రోజుల్లో చర్చలు జరుపుతామని.. ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయపూర్వక మద్దతుతో ఈ మూడు పార్టీల కూటమి ప్రజల ఆశయాలు, అంచనాల మేరకు పనిచేయగలదని ఆశిస్తున్నామని ముగ్గురు నాయకులు అన్నారు.

ఇలాఉంటే పొత్తు విషయమై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, చంద్రబాబు, పవన్ గురు వారం రాత్రి దాదాపు గంటసేపు చర్చలు జరిపారు. అనంతరం శనివారం ఉదయం ఈ నలుగురు నేతలు అమిత్‌షా నివాసంలోనే మరోసారి సమావేశమై మాట్లాడుకున్నారు. ఈ చర్చలు ఫలించి, పొత్తు కుదిరినట్లుగా మూడు పార్టీల పేరుతో సంయుక్త ప్రకటన వెలువడింది.

---

## తెలుగుభాష, సంస్కృతి వ్యాప్తికి కృషి చేస్తా

**- వెంకయ్యనాయుడు**

**- ప్రస్తుత ప్రభుత్వాలు తెలుగుభాషకు ప్రాధాన్యత ఇవ్వటం లేదు**

**- కబ్జాదారులకు నేతల అండ దురదృష్టకరం**



కాకినాడ: భావ వ్యక్తీకరణకు భాష ఎంతో దోహదపడుతుందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు అన్నారు. కాకినాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో శనివారం వెంకయ్యనాయడు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ భాష లేనిదే సమాజం అభివృద్ధి చెందలేదని, సంస్కృతి ఎల్లలు దాటలేదన్నారు. దురదృష్టవశాత్తూ ప్రస్తుత ప్రభుత్వాలు తెలుగుభాషకు ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. ఉపరాష్ట్రపతిగా పదవీవిరమణ చేశానని, అయితే పెదవి విరమణ చేయలేదని చమత్కరించారు. తెలుగు భాష, సాహిత్యం వ్యాప్తికి కృషి చేస్తానన్నారు. భాష వ్యాప్తిలో దినపత్రికలు, సినిమాలు దోహదం చేస్తాయన్నారు. తెలుగు భాషతో పాటు.. సోదర భాషలను కూడా నేర్చుకుందాం అన్నారు.

ప్రస్తుతం ఎక్కడ చూసినా భూముల ఆక్రమణలు, కబ్జాలు పెరిగిపోయాయంటూ, కబ్జాదారులకు నేతలు అండగా ఉండటం దురదృష్టకరమన్నారు. రాజకీయాల్లో కుతంత్రాలు ఎదుర్కోవాలంటే పంచతంత్రాలు నేర్చుకోవాలన్నారు.

# మూడు పార్టీల ఉమ్మడి సభకు మోదీ

**- రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు - సీటురాని వాళ్లు నిరుత్సాహపడొద్దు**

**- పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు**



ఢిల్లీ: భాజపా, జనసేన పొత్తుతో ఎన్నికలకు వెళ్తున్నామని టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో శనివారం ఢిల్లీ నుంచి ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. చిలకలూరిపేటలో నిర్వహించే ఉమ్మడి సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని చెప్పారు. ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని దివాలా తీయించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్ర సహకారం అవసరం. ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకోవడానికి కేంద్రంతో కలిసి ఉండాలి. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకునే పొత్తు పెట్టుకున్నాం. పొత్తులో భాగంగా ఎవరికైనా సీటు రాకుంటే నిరుత్సాహపడొద్దు. సీనియర్లు బాధ్యత తీసుకుని పొత్తు అవసరాన్ని నేతలకు వివరించాలి. సీట్ల సర్దుబాటుపై చర్చలు జరిగాయి.. స్పష్టత వచ్చింది. పోటీ చేసే స్థానాలపై మరో సమావేశం తర్వాత నిర్ణయం ఉంటుంది. మా మధ్య ఎలాంటి గందరగోళం లేదు అని చంద్రబాబు తెలిపారు.

ఈనెల 17న చిలకలూరిపేటలో నిర్వహించే మూడు పార్టీల ఉమ్మడి బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారని చెప్పారు. ప్రధాని షెడ్యూల్‌ను బట్టి అవసరమైతే సభ తేదీని ఒకటిరెండు రోజులు అటూఇటుగా మార్చుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించారు. సీట్ల విషయంలో గందరగోళం లేదని, ఏ పార్టీ ఏ స్థానంలో పోటీ చేస్తుందో రెండ్రోజుల్లో వెల్లడిస్తామని చంద్రబాబు చెప్పారు. కాగా ఎన్డీయేలో టీడీపీ చేరిన తరువాత నిర్వహించే తొలిసభ కావటంతో పార్టీ నాయకులు, శ్రేణులు చిలకలూరిపేట సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు: చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, తెలుగుప్రజల సంక్షేమానికి, పురోగతికి టీడీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని పార్టీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. బీజేపీతో పొత్తు కుదిరి, తిరిగి ఎన్డీయేలో చేరటంపై ఎక్స్ వేదికగా చంద్రబాబు స్పందించారు. ఏపీకి మంచి చేసేందుకే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయన్నారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాట పట్టించేందుకు కలిసిన ఆ కూటమిని ప్రజలు చారిత్రాత్మక తీర్పుతో ఆశీర్వదిస్తారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. మూడు పార్టీలు కలిసి రాష్ట్రాభివృద్ధిలో సువర్ణాధ్యాయం సృష్టిస్తాయన్నారు. రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు మేం కలిసి బాటలు వేస్తాం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి తిరిగి ఎన్‌డీయేలో చేరటం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటుచేసి, అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికేందుకు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నానన్నారు. ఎన్‌డీయేకి టీడీపీని ఆహ్వానిస్తూ జేపీ నడ్డా చేసిన ట్వీట్‌ను చంద్రబాబు రీ ట్వీట్ చేశారు.

### అమిత్‌షాకు చంద్రబాబు కృతజ్ఞతలు

ఎన్డీయేలోకి ఆహ్వానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు చంద్రబాబు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధికి అపారమైన అవకాశాలున్నాయన్నారు. ఆ రాష్ట్రం అభివృద్ధి దేశాభివృద్ధికి కూడా దోహదపడుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధిలో నవశకాన్ని ఆవిష్కరిద్దామన్నారు. అంతకు ముందు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ను ఎన్డీయేలోకి ఆహ్వానిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోదీపై నమ్మకంతో టీడీపీ, జనసేన.. ఎన్డీయేలో చేరాయి. ప్రజల ఆకాంక్షలను బీజేపీ-టీడీపీ-జనసేన నెరవేరుస్తాయి. మోదీ నేతృత్వంలో ఎన్డీయే బలమైన రాజకీయ వేదిక అవుతుందన్నారు.

## చంద్రబాబు, పవన్ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం: జేపీ నడ్డా

ఢిల్లీ: ఏపీలో టీడీపీ, జనసేనతో పొత్తును స్వాగతిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఓ ప్రకటన చేశారు. ఎన్డీయే కుటుంబంలో చేరాలన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు నడ్డా వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత, అద్భుత నాయకత్వంలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు ముందుకెళతాయని తెలిపారు. మూడు పార్టీలు దేశ ప్రగతికి కట్టుబడి ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటు పడతాయని నడ్డా పేర్కొన్నారు.

## కేంద్రం సహకారం అవసరం: అయ్యనపాత్రుడు

అమరావతి(చైతన్యరథం): బీజేపీతో పొత్తును స్వాగతిస్తున్నట్లు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. ఒక్క ఛాన్స్ అని వచ్చి రాష్ట్రాన్ని జగన్ అప్పుల ఊబిలోకి నెట్టారు.. రాష్ట్రం తిరిగి కోలుకోవాలంటే కేంద్ర సహకారం తప్పనిసరి.. బీజేపీతో పొత్తు పెట్టుకోవాలన్న చంద్రబాబు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అయ్యన్నపాత్రుడు ఎక్స్‌లో పేర్కొన్నారు.

## టీడీపీ నేత పాలి ప్రసాద్ మృతికి చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్, ఏలూరు జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్ మృతి కి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ప్రసాద్ మృతి పార్టీ కి తీరని లోటు అన్నారు. 40 ఏళ్లుగా పార్టీలో వివిధ స్థాయిల్లో పని చేసిన ప్రసాద్...చివరి శ్వాస వరకూ పార్టీ పటిష్టతకు కృషి చేశారని కొనియాడారు. హస్తకళల అభివృద్ధి కోసం పాటుపడ్డారని గుర్తు చేశారు. ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## రాష్ట్ర పునర్నిర్మాణం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమితోనే సాధ్యం

**ఈ కూటమి విన్నింగ్ టీమ్‌గా నిలిచిపోతుంది: అచ్చెన్నాయుడు**



అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అధోగతి పాలయిన రాష్ట్ర పునర్నిర్మాణం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమితోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ పాలనలో అన్ని వ్యవస్థలూ విధ్వంసానికి గురయ్యాయి.. జగన్ పాలనలో బాధితులు కాని వర్గం అంటూ లేరు.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యమే లేకుండా చేసిన ఈ దుర్మార్గ పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించేందుకు మూడు పార్టీలు జతకట్టడం శుభ పరిణామమని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ కూటమికి మద్దతు తెలియజేస్తున్నారు. ప్రజల ఆశీర్వాదంతో విన్నింగ్ టీమ్‌గా నిలిచిపోతుంది. రాష్ట్రాన్ని పునర్నిర్మించడమనే ఏకైక అజెండాతో మూడు పార్టీలు మహా కూటమిగా ఏర్పడ్డాయి. జగన్ చేసిన విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టడానికి కేంద్ర ప్రభుత్వ తోడ్పాటు చాలా అవసరం. కేంద్ర ప్రాయోజిత పథకాలు, అమరావతి నిర్మాణం, పోలవరం, నదుల అనుసంధానం, విభజన చట్టం హామీలు సత్వర అమలుకు కేంద్ర సహకారం అవసరం. తెలుగుదేశం-జనసేన పార్టీలు పొత్తు పెట్టుకుంటేనే తాడేపల్లి ప్యాలెస్ వణికిపోయింది. ఇప్పుడు బీజేపీ చేరడంతో ఈ మహా కూటమిని చూసి దుకాణం సర్దుకొని పారిపోవడానికి వైసీపీ నేతలు సిద్ధంగా ఉన్నారు. ప్రజల కోసం,ప్రజల తరుపున ఏర్పడిన తెలుగు దేశం- జనసేన - బీజేపీ రాష్ట్రాభివృద్ధికి బాటలు వేస్తూ బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా

**ఈనెల 15న ఎన్నికల షెడ్యూల్?**

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ కీలక నిర్ణయం ప్రకటించారు. తన పదవికి రాజీనామా చేశారు.తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తక్షణమే ఆమోదించారు. ఈవిషయాన్ని కేంద్రన్యాయమంత్రిత్వ శాఖ ప్రకటించింది. కాగా, కేంద్ర ఎన్నికల కమిషన్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ మాత్రమే మిగిలి ఉన్నారు.

### ఈనెల 15వ తేదీన ఎన్నికల షెడ్యూల్?

సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేయనుంది. మార్చి 15వ తేదీన పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు.. ఐదు రాష్ట్రాల అసెంబ్లీఎన్నికలకు కూడా షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఎన్నికల నిర్వహణకుసంబంధించి ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఇతర ఉన్నతాధికారుల బృందం ఇప్పటికే పలు రాష్ట్రాల్లో పర్యటించారు. ఈ నెల 11వ తేదీన ఎన్నికల పరిశీలకులతో సమావేశం కానుంది కేంద్రఎన్నికల సంఘం. సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకలతో ఢిల్లీలో సమావేశం నిర్వ హించనున్నారు. అనంతరం 12,13తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించనుంది. 14వ తేదీన పూర్తి స్థాయిలో మరోసారి ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించి.. ఆ తరువాత 15వ తేదీన షెడ్యూల్‌ను కేంద్రఎన్నికల సంఘం ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## రాష్ట్ర అభివృద్ధి కోసమే పొత్తు: పవన్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి కోసమే టీడీపీ,జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. మూడు పార్టీల పొత్తు నిర్ణయం అనంతరం ఆయన ఎక్స్‌వేదికగా స్పందించారు. ఉమ్మడి ఏపీ విభజనతో ఒక దశాబ్దంపాటు సామాజిక, ఆర్థిక రాజకీయ గందరగోళం ఏర్పడింది. ఐదేళ్లుగా వైసీపీ అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని దోచుకుంది. బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు సాధారణ మైపోయాయి. వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారు. 30 వేలకు పైగా మహిళలు తప్పిపోయారు. దళితులపై అఘాయిత్యాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ప్రతిపక్ష ఓటు చీలితే సీఎం జగన్‌కు లాభం జరుగుతుంది. ఓటు చీలకూడదనే.. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయి.రాష్ట్ర అభివృద్ధికోసం రానున్న రోజుల్లో మూడుపార్టీలు కలిసి పనిచేస్తాయి. ఎన్డీయేలో మమ్మల్ని భాగస్వామ్యం చేసుకున్నందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కూడా ధన్యవాదాలని పవన్ పేర్కొన్నారు.

## ఇది రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే పొత్తు: లోకేష్



అమరావతి (చైతన్యరథం): టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు కుదిరిన నేపథ్యంలో, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ అనే మూడు శక్తులు ఏకమయ్యాయని పేర్కొన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా గత ఐదేళ్లుగా చీకటిలో మగ్గిపోయిన రాష్ట్రానికి ఈ పొత్తు ఒక ముఖ్యమైన ఘట్టం అని అభివర్ణించారు. ఈ పొత్తు చరిత్రలో నిలిచిపోతుందని నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవితకు, ప్రజల జీవితాలకు ఇదొక సానుకూల మేలి మలుపు అని వివరించారు.

## చంద్రబాబు దేశ ప్రజల మన్నన పొందిన నేత

***- ప్రధాని స్థాయి వ్యక్తి***

***- ఉన్నతమైన వ్యక్తి అని ప్రత్యర్థులు సైతం అంగీకరిస్తారు***

***- టీడీపీ అధినేతపై అర్నబ్ గోస్వామి ప్రశంసలు***

న్యూఢిల్లీ: టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అనుభవం, సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను ప్రముఖ సీనియర్ టీవీ జర్నలిస్టు, రిపబ్లిక్ టీవీ అధినేత అర్నబ్ గోస్వామి ఘనంగా కొనియాడారు. శుక్రవారం నాడు తమ ఛానల్లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో గోస్వామి ఈ విధంగా వ్యాఖ్యలు చేశారు.

"రాజకీయ జర్నలిస్టుగా చెబుతున్నాను. నెంబర్లు కాదు ముఖ్యం. వ్యక్తిత్వం.. అవగాహన చాలా ముఖ్యం"

"నేను రాజకీయ జర్నలిస్టుగా పనిచేసే కాలంలో మైక్ పట్టుకొని పరిగెత్తుతూ చంద్రబాబును ఇంటర్వ్యూలు చేసిన ప్రతి సందర్భంలో, ఆయనతో మాట్లాడిన ప్రతిసారీ ఆయన ప్రధానమంత్రి కావడానికి అర్హత ఉన్న వ్యక్తిగా అనిపించేది"

"ఆయన చాలా ఉన్నతమైన ఆలోచనలు ఉన్న వ్యక్తి... పరిపాలనలో డిజిటల్‌విప్లవానికి నాందిపలికింది ఆయనే... దేశానికి ఇ-గవర్నెన్స్ తీసుకొచ్చింది కూడా ఆయనే"...

"నేనేమీ ఎవరిని అంత తేలిగ్గా పొగిడే వ్యక్తిని కాదు... రాజకీయంగా ఆయన ఎటువైపు ఉన్నారనే దానితో సంబంధం లేదు. రాజకీయ నాయకుడిగా, పాలకుడిగా చంద్రబాబు పట్ల దేశం మొత్తానికి ఎంతో గౌరవం ఉంది. ఆయన ఉన్నతమైన వ్యక్తి అని ఆయన రాజకీయ ప్రత్యర్థులు సైతం అంగీకరిస్తారు".



### బాబాయి హత్యలో
# నిజాలు బయటకొస్తాయని జగన్ భయం

- అందుకే దస్తగిరి కుటుంబంపై వైసీపీ రౌడీల దాడి
- దాడులు, దౌర్జన్యాలతో ప్రజాభిప్రాయాన్ని మార్చలేరు
- అచ్చెన్నాయుడు విమర్శలు

అమరావతి(చైతన్యరథం): బాబాయి బాత్రూం మర్డర్ కేసు మిస్టరీ వీడుతుందనే భయంతోనే జగన్‌రెడ్డి దాడులు, బెదిరింపులకు దిగుతున్నాడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. వివేకా హత్య కేసులో అప్రూవర్ షేక్ దస్తగిరి తండ్రి షేక్ హాజీవలిపై వైసీపీ రౌడీల దాడి దుర్మార్గం అని ఒకప్రకటనలో అచ్చెన్నాయుడు ఖండించారు. ఒకవైపు చెల్లెళ్లు, మరోవైపు వివేకా హత్యలో నిందితుడు దస్తగిరి వాస్తవాలు బహిర్గతం చేస్తారనే భయంతో జగన్‌రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడు. పులివెందులలో జగన్‌రెడ్డి అరాచకాలకు, అకృత్యాలకు కాలం చెల్లింది. వైఎస్ కుటుంబం నాలుగైదు దశాబ్దాలుగా పులివెందులను శాసించారు. ఇప్పుడు వివేకా హత్య కేసులో జగన్‌రెడ్డి ముసుగు తొలగిపోవడంతో పులివెందుల ప్రజలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. ఆ నిస్పృహలో దాడులకు తెగబడుతున్నాడు. కేసులు,దాడులు, దౌర్జన్యాలతో భయపెట్టి కాలం నెట్టుకురావాలని చూస్తు న్నారు. వివేకా హత్యకు గొడ్డలి అందించిన చేయి ఎవరిదో దస్తగిరి రెండు రోజుల క్రితం బయటపెట్టాడు. జగన్‌రెడ్డీ..ఇలాంటి హత్యా రాజకీయాలకు,దాడులు,దౌర్జన్యాలకు కాలం చెల్లింది. ప్రజాస్వామ్య దేశంలో ఇంకా నీ నియంతృత్వ పోకడలు, ఫ్యాక్షన్ వ్యవహారం చెల్లదు. దస్తగిరి తండ్రిపై దాడి చేయడంతోనే పులివెందులలో జగన్‌రెడ్డి ఓటమి ఖరారైపోయింది. తక్షణమే దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి. దస్తగిరి కుటుంబానికి కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.



### దస్తగిరి తండ్రిపై దాడి

పులివెందుల:మాజీ మంత్రి వైఎస్ వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి తండ్రి హాజీవలీపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. శుక్రవారం రాత్రి పులివెందులలో దస్తగిరి తండ్రిని కొందరు వ్యక్తులు బెదిరిస్తూ.. దాడికి పాల్పడారు. శివరాత్రి జాగరణకు వెళ్లిన హాజీవలీను అడ్డగించి దాడి చేశారు.దస్తగిరి తండ్రివి నీవేనా అని అడిగి.. జగన్‌రెడ్డిని విమర్శించి ఆయనతో పోటీపడే స్థాయి నీ కొడుక్కువుందా?... దస్తగిరిని ఎలాగైనా చంపేస్తాము" అని సదరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. అయితే జగన్ పేరుతో బెదిరించి దాడిచేశారు కాబట్టి వైసీపీకి చెందిన వారే అని దస్తగిరి తండ్రి హాజీవలీ ఆరోపించారు. పులివెందుల మండలం నామాలగుండు వద్ద దాడి చేశారని బాధితుడు చెప్పాడు. దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హాజీవలీ ప్రస్తుతం పులివెందులలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.

అవినాష్ బెయిల్ రద్దుచేయాలి: దస్తగిరి

ఈ ఘటనపై దస్తగిరి పులివెందులలో మీడియాతో మాట్లాడారు. మా నాన్న హాజీవలీపై వైసీపీ కార్యకర్తలు దాడి చేశారు.. అవినాష్‌రెడ్డి బెయిల్‌పై బయట ఉండటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి.. అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 12న హైదరాబాద్ సీబీఐ కోర్టులో వాయిదాకు వెళుతున్నా. నా తండ్రిపై జరిగిన దాడి గురించి సీబీఐ కోర్టులో పిటిషన్ వేస్తా. పులివెందుల వైసీపీ నాయకులకు దమ్ముంటే నాతో చూసుకోవాలి. మా కుటుంబం జోలికి రావాల్సిన అవసరం ఏముంది? - ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదు.. దేనికైనా సిద్ధం. పులివెందుల వైసీపీ నాయకులతో ఇక నుంచి ఢీ అంటే ఢీ అంటానని దస్తగిరి స్పష్టం చేశారు.

# మేనిఫెస్టో పేరుతో మరో మోసానికి సిద్ధమైన జగన్

- అవి సిద్ధం సభలు కాదు, అబద్ధాల సభలు
- గత మేనిఫెస్టో హామీలే అమలు చేయలేదు
- జగన్ పాలనలో వంచనకు గురైన రాష్ట్రం
- ధ్వజమెత్తిన మాజీమంత్రి ఆలపాటి

అమరావతి (చైతన్యరథం): జగన్ నాయకత్వంలో రాష్ట్రం వంచనకు గురైందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆలపాటి మాట్లాడుతూ మేదరమెట్ల 'సిద్ధం' సభలో మేనిఫెస్టో పేరుతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి జగన్ సిద్ధమయ్యారని విమర్శించారు. కొత్త మేనిఫెస్టో విడుదల చేసేముందు పాత మేనిఫెస్టోను ఎంతవరకు అమలు చేశారో జగన్ తెలపాలి. 17శాతం కన్నా ఎక్కువ హామీలు అమలు చేసివుంటే మేదరమెట్ల 'సిద్ధం' సభలో రుజువు చేయాలి. ఎన్నికలకు ముందు మేనిఫెస్టో అంటే బైబిల్, ఖురాన్, భగవద్గీతకంటే గొప్పదని జగన్ అన్నారు. అధికారం వచ్చాక మేనిఫెస్టోలో 17శాతం కంటే ఎక్కువ అమలుపరచలేదు. ఈ విషయమై జగన్ సహా వైసీపీ నాయకులు నోరు విప్పాలి. కొత్త మేనిఫెస్టోతో ప్రజల్ని మాయ చేయడానికి వస్తున్న జగన్‌ను ప్రజలు నమ్మరు. 'ఒక్క ఛాన్స్' అని అధికారంలోకి వచ్చిన జగన్ అన్నివర్గాలనూ నట్టేట ముంచాడు. జగన్ ప్రభుత్వం రైతాంగం నడ్డివిరిచింది. కార్పొరేషన్‌లను, మద్యం ఆదాయాన్ని తాకట్టుపెట్టి 8లక్షల కోట్లు అప్పెందుకు చేశారు? జగన్ పాలనలో ఏ వర్గం జీవన ప్రమాణాలు మెరుగయ్యాయో తెలపాలి. సామాజిక న్యాయం చేసి ఉంటే దళిత డాక్టర్ సుధాకర్, బీసీ నాయకుడు చంద్రయ్యలు చనిపోయేవారేకాదు. ఉద్యోగ సంఘాలకు న్యాయం చేయకపోగా..వారిని మద్యం దుకాణాల వద్ద కాపలా ఉంచారు. జగన్‌కు విశ్వసనీయత లేదనడానికి అనేక నిదర్శనాలున్నాయని



ఆలపాటి ధ్వజమెత్తారు.

### సుబ్బారెడ్డి మాటల్లో అర్థమేంటి?

మూడు ముక్కలాట తరువాత నాలుగవ రాజధాని హైదరాబాద్ అని జగన్ బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి చెప్పిన మాటలు ఎవరిని మోసం చేయడానికో తెలపాలి. ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులు సకాలంలో చేపట్టకుండా డయాఫ్రం వాల్‌ను నాశనం చేశారు. రివర్స్ టెండర్ ద్వారా ఏం సాధించారు? జగన్ ఒట్టి అబద్ధాలపుట్ట. ప్రాజెక్టులు లేవు, జాబ్ క్యాలెండర్ లేదు, ప్రతి జనవరికి ఒక మెగా డీఎస్సీ వేస్తానన్నావు.. ఏదీ? నిరుద్యోగ యువతీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించావా? సీపీఎస్ రద్దు చేస్తానని మాట ఇచ్చారు. మాట నిలబెట్టుకోలేక పోయారు.అధికారంలోకి రాగానే సీపీఎస్‌పై అవగాహన లేక హామీ ఇచ్చామని మాట మార్చారని ఆలపాటి అన్నారు.

### బీసీలకు ద్రోహం

జగన్ పాలనలో బీసీలు పూర్తిగా వంచనకు గురయ్యారు. ఎన్నికలకు ముందు బీసీల అభివృద్ధికి కృషిచేస్తాను,వారి జీవనవిధానం మారుస్తానని జగన్‌హామీ ఇచ్చాడు. బీసీలకు మూడు వంతుల బడ్జెట్ కేటాయిస్తానన్నావు. కేటాయించావా?150కార్పొరేషన్‌లను ఏర్పాటు చేస్తానన్నావు,ఏర్పాటు చేసిన కార్పొరేషన్ కార్యాలయాల్లో కుర్చీలు కొనుక్కోవడానికి కూడా నిధులివ్వలేదు. రాజ్యాంగ బద్ధంగా బీసీలకు కేటా యించిన నిధులను పక్కదారి పట్టించారని ఆలపాటి విమర్శించారు.

### ఉద్యోగులకు తీవ్రఅన్యాయం

చంద్రబాబు హయాంలో 16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నా ఉద్యోగులకు 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం.ఈరాష్ట్రాన్ని అభివృద్ధి చేసే క్రతువులో ప్రభుత్వ ఉద్యోగులను చంద్రబాబు భాగస్వాములను చేశారు. జగన్ పాలనలో ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగింది. విద్యా విధానాన్ని సర్వనాశనం చేశారు. నాడు-నేడు పేరుతో మొత్తం అవి నీతిమయం చేశారు. ఉపాధ్యాయులకూ న్యాయం చేయలేదు.ఉద్యోగులను దారుణంగా మోసం చేశారని ఆలపాటి దుయ్యబట్టారు.

### పేదల సెంటు స్థలంలో అవినీతి

పేదలకు సెంటు స్థలం ఇస్తానని చెప్పి 44 గజాలు మాత్రమే ఇచ్చి మోసం చేశారు. 30లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చానన్నారు. అందులో అంతా అవినీతే. జగన్ ఇచ్చిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాల కోసం అప్పులు తీసుకుని పేదలు అప్పులపాలయ్యారు. 5 నుండి 10రూపాయల వడ్డీతోఅప్పులు తెచ్చుకొని ఇళ్లు కట్టుకోవడానికి ప్రయత్నించి, కట్టుకోలేక సర్వం నష్టపోయారు. ఎన్నిళ్లు పూర్తయ్యాయో చెప్పాలి. సంవత్సరానికి 5 లక్షల ఇళ్లన్నావు. 5వేల ఇళ్లన్నా పూర్తయ్యాయా.చంద్రబాబుహయాంలో షేర్‌వాల్ టెక్నాలజీ కింద, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పేదల కోసం టిడ్కో ఇళ్లను కట్టిస్తే, వాటిని పేదలకు అందకుండా చేశారని ఆలపాటి విమర్శించారు.

### తల్లి, చెల్లికి అన్యాయం చేశారు

తల్లి,చెల్లికి అన్యాయం చేశారు. బాబాయి హత్య కేసులో అవినాష్‌రెడ్డిని కాపాడుకున్న రోజు నుంచే జగన్ పతనం ప్రారంభమైంది. బాబాయి కూతురు సునీతారెడ్డి వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా జగన్‌రెడ్డి! సమాధానం చెప్పలేనప్పుడు రాష్ట్రాన్ని పరిపాలించే హక్కులేదు. తప్పుకుంటే సంతోషం, లేకుంటే తల్లి, చెల్లెళ్లకు న్యాయం చేయలేని సీఎంగా, చరిత్ర హీనుడిగా నిలిచిపోతావని జగన్ మోహన్‌రెడ్డిపై ఆలపాటి ధ్వజమెత్తారు.

# నేటి శంఖారావం షెడ్యూల్



**ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం**

**(భారత్ పెట్రోలియం బంక్ వద్ద, లత్తవరం, ఉరవకొండ మండలం)**

**ఉదయం**

- 10.00 - అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ప్రసంగం.
- 10.05 - ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ప్రసంగం.
- 10-15 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
- 10.32 - ఉరవకొండ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గౌతమ్ ప్రసంగం.
- 10.34 - ఉరవకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పయ్యావుల కేశవ్ ప్రసంగం.
- 10.36 - ఉరవకొండ నియోజకవర్గ శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
- 10.56 - పార్టీ కేడర్‌తో లోకేష్ ముఖాముఖి.
- 11.26 - పార్టీ కేడర్‌కు లోకేష్ చేతులమీదుగా సూపర్-6కిట్ల అందజేత.
- 11.28 - పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
- 11.29 - పార్టీకేడర్‌తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
- 12.50 - యువనేత నారా లోకేష్ రాయదుర్గం చేరిక.
- 1.00 - రాయదుర్గం నియోజకవర్గంలో భోజన విరామం.

**రాయదుర్గం నియోజకవర్గం**

**(రాయల్ డిగ్రీ కాలేజ్, కనేకల్ రోడ్, రాయదుర్గం)**

**మధ్యాహ్నం**

- 2.30 - అనంతపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ప్రసంగం.
- 2.35 - ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ప్రసంగం.
- 2-45 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
- 3.02 - రాయదుర్గం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కే.మంజనాథ్ గౌద ప్రసంగం.
- 3.04 - రాయదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాలవ శ్రీనివాసులు ప్రసంగం.
- 3.06 - రాయదుర్గం నియోజకవర్గ శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
- 3.26 - పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ ముఖాముఖి.
- 3.54 - పార్టీ కేడర్‌కు లోకేష్ చేతులమీదుగా సూపర్-6కిట్ల అందజేత.
- 3.58 - పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
- 3.59 - పార్టీకేడర్‌తో యువనేత లోకేష్ సెల్ఫీ.
- 5.00 - యువనేత కల్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి చేరిక.

**కల్యాణదుర్గం నియోజకవర్గం**

**(గరుడపురం రోడ్, కల్యాణదుర్గం) సాయంత్రం**

- 5.00 - అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ప్రసంగం.
- 5.05 - ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ప్రసంగం.
- 5-15 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
- 5.32 - కల్యాణదుర్గం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బాల్యం రాజేష్ ప్రసంగం.
- 5.34 - కల్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఏ.సురేంద్రబాబు ప్రసంగం.
- 5.36 - కల్యాణదుర్గం నియోజకవర్గ శంఖారావంలో యువనేత నారా లోకేష్ ప్రసంగం.
- 5.56 - పార్టీ కార్యకర్తలతో యువనేత లోకేష్ ముఖాముఖి.
- 6.26 - పార్టీ కేడర్‌కు బాబు సూపర్ సిక్స్ కిట్ల అందజేత.
- 6.28 - టీడీపీ కార్యకర్తలచే యువనేత లోకేష్ ప్రతిజ్ఞ.
- 6.29 - పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
- 6.30 - రోడ్డుమార్గం ద్వారా అనంతపూర్ అర్బన్ నియోజకవర్గానికి ప్రయాణం
- 7.45 - అనంతపూరం శివార్లలోని రుద్రంపేట చేరుకుని, అక్కడ బస చేస్తారు.

చైతన్యరథం



# వన్ అండ్ ఓన్లీ.. కంగాటి

- అవినీతి.. అరాచకం.. ఫ్యాక్షనిజం
- ఇసుక.. మద్యం.. భూకబ్జాలు..
- పర్ఫెక్ట్ ప్లాన్‌తో నేరాలు, ఘోరాలు
- ప్రతి పనికీ రేట్లు పెట్టిన ఎమ్మెల్యే
- పత్తికొండను ఉత్తికొండ చేసిన వైనం

ఆమె కొంగు బిగిస్తే -కాంట్రాక్టర్లు మోకరిల్లుతారు. ముంజేతి గాజుల్ని వెనక్కి లాగితే -అధికార యంత్రాంగం అల్లాడిపోతారు. ఆమె కన్నెర్ర చేస్తే -కునుకుతీయదు పత్తికొండ. మోస్ట్ పవర్‌ఫుల్ వుమెన్ ఎమ్మెల్యే -కంగాటి శ్రీదేవి. ఆమె తెగువ నియోజకవర్గ అభివృద్ధి కోసమైవుంటే.. పత్తికొండ పసిడికొండై ఉండేది. ఆమె తెగువ -పగ, పదవీకాంక్షకు పరిమిత మవ్వడంతో.. పత్తికొండ ఉత్తికొండగా మిగిలింది. ఐదేళ్ల చీకటి చరిత్రలో నిత్యం వెలిగే అవినీతి కణిక -కంగాటి శ్రీదేవి.

కరెన్సీ కట్టలు కనిపించకపోతే-ఆమెకు నిద్ర పట్టదు. అధికారులు మడుగులొత్తకపోతే -ఆమెకు కుదురుండదు. ఆమె చెయ్యని అవినీతి లేదు. చెయ్యలేని అరాచకం లేనే లేదు. కర్నాటక సరిహద్దులోని పత్తికొండ నియోజకవర్గ భౌగోళిక పరిస్థితులు ఒకంత వైవిధ్యం. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలూ ఇక్కడ ఎక్కువే. అలాంటి నియోజకవర్గానికి ఆమె -ప్రజలెన్నుకున్న ఎమ్మెల్యే. లోకల్ పాలెగాళ్లు నిలబెట్టుకున్న పెత్తందారు. ఫ్యాక్షనిజాన్ని కొంగు అంచున ముడేసిన -మేడమ్. అందుకే పత్తికొండలో 'యస్'లు, 'నో'లు ఉండవ్. ఓన్లీ.. -కంగాటి రూల్!

అభివృద్ధికి మారుపేరు పత్తికొండ అన్నది ఒకప్పుడు. ఇప్పుడది ఉత్తికొండే. ఒకవైపు అవినీతి, మరోవైపు ఫ్యాక్షన్ రాజకీయాలను సమాంతరంగా నడిపించే నియంత ఆమె. కమీషన్లివ్వకుంటే కాంట్రాక్టర్ వాహనాలను ధ్వంసం చేయడం, ఇసుక అక్రమాలకు సహకరించని అధికారులను వేధించడం వంటి ఘటనలు కోకొల్లలు. ప్రభుత్వ దుకాణాల్లో పొరుగు రాష్ట్రాల మద్యం అమ్మించడం, రెవెన్యూ రికార్డులను తారుమారు చేయించి భూములను దిగమింగడం, అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులకు ఇచ్చే కోడిగుడ్లు, చిక్కీవంటి వాటిల్లో కమీషన్లు కొట్టేయడం.. గత ఐదేళ్లలో ఇక్కడ సర్వసాధారణం.

ప్రతి పనికీ పర్సంటేజ్ తీసుకోవడం కంగాటి స్టయిల్. కాదని ఎదురు తిరిగితే -అంతే! ప్రభుత్వ స్థలాలకు పట్టాలు పుట్టించి అన్యాక్రాంతం చేయడం, కొండలను మింగేయడం వంటి నేరాలు, ఘోరాల మధ్య పత్తికొండ విధ్వంసమైంది. ఉపాధి హామీ కూలీల రెక్కల కష్టాన్నీ మింగేసిన మహా ప్రజా సేవకురాలు శ్రీదేవి. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అయిదేళ్లలో ఎమ్మెల్యే శ్రీదేవి సంపాదించింది రూ.2 వేల కోట్లకు పైనే. పక్కా ప్లాన్‌తో అవినీతికి పాల్పడటం మేడమ్ స్టయిల్. పత్తికొండ, వెల్దుర్తి మండలాల దందా బాధ్యత సోదరుడికి అప్పగించారు.కృష్ణగిరి, మద్దికెర మండలాలు సహా సెటిల్‌మెంట్లు దందాలను కొడుకు రామ్మోహన్‌రెడ్డికి బదలాయించారు. పత్తికొండలో శ్రీదేవి కుటుంబం పేరు చెబితే.. కాంట్రాక్టర్లు కాలు పెట్టడానికే భయపడతారు. ఇటీవల నిర్వహించిన రోడ్డు టెండర్లలో పాల్గొనడానికీ కాంట్రాక్టర్లు ముందుకు రాలేదంటే కారణం వీరికి ట్యాక్స్ చెల్లించలేకే.

## కబ్జాలు, సెటిల్‌మెంట్లు

భూదందాలు, సెటిల్‌మెంట్లు, అసైన్డ్ భూములను తమకు అనుకూలమైన వారి పేరుతో ఆన్‌లైన్‌కు ఎక్కించడం వంటి నేరాలు, ఘోరాలు ప్రతిరోజూ జరుగుతూనే ఉంటాయి. ఎమ్మెల్యే అవినీతి శ్రీదేవి కోట్ల రూపాయల్లో దందాలు నిర్వహిస్తుంటే, ఆమె కొడుకు రామ్మోహన్‌రెడ్డి సెటిల్‌మెంట్ల బాధ్యత తీసుకున్నాడు. పత్తికొండ, ఆదోని రోడ్‌లో 20 ఎకరాల స్థలాన్ని ఆక్రమించి పత్రాలు కూడా సృష్టించారు. వెల్దుర్తిలో ప్రత్యేక విల్లా కోసం 2 ఎకరాల భూమి కబ్జాచేసి పెట్టారు. ఇది ఎమ్మెల్యే కుమారుడి కోసమని సమాచారం. మద్దిగిరి మండలంలో అగ్రహారం వద్ద 10 ఎకరాల భూమిని ఎమ్మెల్యే కుటుంబసభ్యుల పేరుమీద రాయించుకున్నారు. కల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే కుటుంబసభ్యుల పేరుమీద అధికారికంగా 60 ఎకరాల భూమి ఉంది. ఇది మొత్తం దందాల ద్వారా వచ్చిందే. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పక్కన ఉన్న కోట్ల రూపాయల విలువైన స్థలం కూడా సెటిల్‌మెంట్ల ద్వారా దక్కించుకున్నదే.

## పత్తికొండ రక్తపు మరకలు

నియోజకవర్గాన్ని ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డాగా మార్చి తన అవినీతి సామ్రాజ్యాన్ని శ్రీదేవి మరింత విస్తరించారు. మామూళ్లుఇవ్వకపోతే పత్తిపాడులో మామూలుగా ఉండదు. పనిచేసే కూలీలను కూడా వదలకుండా దాడులు చేయడం సర్వసాధారణం. అమతకాడు టోల్‌ప్లాజా వద్ద ఎమ్మెల్యే వాహనాలు వదలడంలో జాప్యం జరిగిందనే ఉద్దేశంతో టోల్‌గేట్ మొత్తాన్ని ధ్వంసం చేసి తిరిగి వారివద్ద రూ.30 లక్షలు వసూలు చేశారు. రైల్వే పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ కమిషన్ ఇవ్వలేదనే ఉద్దేశంతో సూపర్‌వైజర్‌ను బొలెరో వాహనంతో ఢీకొట్టి సైట్‌లోని కంకర మిషన్‌ను ఎత్తుకెళ్లారు. ఈఅంశంపై ఎమ్మెల్యే శ్రీదేవితో సెటిల్‌మెంట్‌కు రాలేదని.. సైట్‌కు మళ్లీ వెళ్లి దాడి చేసిన చరిత్ర ఎమ్మెల్యే శ్రీదేవిదే. ఎమ్మెల్యే కుమారుడు రామ్మోహన్‌రెడ్డి ఆగడాలకు వ్యాపారస్తులు పత్తికొండ వదిలి పరారవుతున్నారు. వెల్దుర్తి మండ లంలో ఇనుప ఖనిజం తవ్వకాల్లో తనకు వాటాఇవ్వాలని మైనింగ్ యాజమాన్యాన్ని వేధించారు.

## కొండలు కనిపించవు

పత్తికొండలో దశాబ్దాల కాలం నుంచి ఉన్న కొండలు నేడు కనుమరుగయ్యాయి. కంగాటి శ్రీదేవి కన్ను పడిందంటే కొండలే కాదు ప్రభుత్వ భూములు సైతం మాయమవుతుంటాయి. పత్తికొండ మండలం దూదేకొండ సమీపంలోని తిప్పగుట్టలో, కృష్ణగిరి కొండల్లో పెద్దఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతోంది. పార్వతీకొండను తవ్వుకుని ట్రాక్టర్ మట్టి రూ.4 వేలకు అమ్ముకున్నారు. ఈ దందాలో రూ.15 కోట్లు వెనకేశారు. అసైన్డ్ భూముల్లో సైతం అక్రమంగా తవ్వకాలు చేస్తూ కోట్ల రూపాయలు గడించారు.

## చెరువులనూ వదల్లేదు

పల్లె సీమలకు జీవనాధారమైన చెరువులను సైతం వదలకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువుల్లో సైతం పెద్దఎత్తున తవ్వకాలు చేపట్టారు. ఎమ్మెల్యే శ్రీదేవికి అత్యంత సన్నిహితుడైన రామిరెడ్డికి చెరువుల మరమ్మత్తు కార్యక్రమాల పేరుతో పెద్దఎత్తున కాంట్రాక్టులు అప్పగించి ఎటువంటి పనులు చేయకుండానే రూ.20కోట్ల బిల్లుల చెల్లించారు. తుగ్గలి మండలంలో 13చెరువులు, పత్తికొండ డివిజన్‌లో 20చెరువుల పూడికతీత, పైప్‌లైన్లు, మరమ్మత్తు పనుల్లో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. నీటి సామర్థ్యం పెంచి రైతులకు ఉపయోగపడే విధంగా చేయాల్సిన పనులను కాంట్రాక్టర్లకు అనుకూలంగాచేసి రైతు ప్రయోజనాలను బలిచేశారు.

## ఇసుక దోపిడీ

తుగ్గలి మండలం గొందిమడుగులలో రేయింభవళ్లు ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహిస్తూ ఎమ్మెల్యే శ్రీదేవి కోట్ల రూపాయలు గడించారు. ఇసుకను తవ్వి కర్నాటకకు తరలిస్తూ ఒక్కో లారీకి రూ.50 వేలు వెనకేసుకుంటున్నారు. ఈ దందాపై ప్రశ్నించిన గ్రామస్తులపై సైతం శ్రీదేవి అనుచరులు దాడులకు పాల్పడ్డారు. నియోజకవర్గంలో ఇసుక లారీ వచ్చిందంటే ఎమ్మెల్యే కుటుంబసభ్యులకు ట్యాక్స్ చెల్లించాల్సిందే. అధిక ధరకు ఇసుక కొనలేక పక్కా ఇళ్లు కూడా మధ్యలో నిలిచిపోయిన సంఘటనలు ఉన్నాయి.

## రియల్ ఎస్టేట్‌లో శ్రీదేవి పెట్టుబడులు

పత్తికొండ, తుగ్గలి, కృష్ణగిరితోపాటు నియోజకవర్గంలో పలుచోట్ల పెద్దఎత్తున వెంచర్లు వేయడం జరిగింది. వీటిన్నింటికీ పెట్టుబడి పెట్టింది అవినీతి శ్రీదేవే. ఎర్రమట్టి అక్రమ తవ్వకాలతో కొండలను, గుట్టలను కరిగించేసి వచ్చిన సొమ్మును రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడిగా పెట్టి అయిదేళ్లలో రూ.100 కోట్ల మేర వెనకేశారు. దూదేకొండ, తిప్పగుట్ట పరిసర ప్రాంతాల్లో వేసిన వెంచర్లకు ప్రభుత్వ నిధులతో రోడ్లు వేయడం, మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి ఎన్నో జరిగాయి. ఈ వెంచర్లకు సంబంధించి గ్రామ పంచాయతీలకుగానీ, మున్సిపాలిటీలకుగానీ ఎక్కడా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు.

## మద్యం వ్యాపారం

కర్నాటక నుంచి మద్యాన్ని నేరుగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లోకి డంప్ చేసి నెలకు రూ.2 కోట్ల మేర సొమ్ము వెనకేస్తున్నారు. ఈ తతంగాన్ని ఎమ్మెల్యే భర్త నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం మద్యపానాన్ని నియంత్రిస్తున్నామని చెప్పుతుంటే ఎమ్మెల్యే కుటుంబసభ్యులు మాత్రం గ్రామానికి 5కు పైగా బెల్టు షాపులు ఏర్పాటుచేసి రాత్రింబవళ్లు మద్యాన్ని విక్రయిస్తున్నారు. నియోజకవర్గంలో టెండర్ల ద్వారా దక్కించుకున్న బార్లను కూడా వదలకుండా డబ్బులు వసూలు చేశారు. ఎమ్మెల్యే భర్త నారాయణరెడ్డి నియోజకవర్గంలోని బార్‌ల యజమానులందరినీ పిలిచి ఏటా రూ.20లక్షలు చెల్లిస్తేనే బార్‌లు కొనసాగిస్తామని లేకుంటే దాడులు చేస్తామంటూ బెదిరించారు.

## ప్రతి పనికీ రేటు

పత్తికొండలో పర్సంటేజీలు, ట్యాక్స్‌లే కాదు ప్రభుత్వ వ్యవహారాల్లో కూడా ప్రతి పనికీ ఒక రేటు పెట్టారు. రెవెన్యూ రికార్డుల్లో మార్పులు, చేర్పులు చేయాలన్నా, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో చేరాలన్నా ఎమ్మెల్యే కుమార్తె స్నేహారెడ్డికి ట్యాక్స్ చెల్లించాల్సిందే. వాం రేట్లు ఇలా ఉన్నాయి. సబ్‌స్టేషన్ ఉద్యోగాలు రూ.25 లక్షలు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు రూ.2 కోట్లు, అధికారుల బదిలీ, పోస్టింగుల్లో రూ.5 కోట్లు, కాంట్రాక్టర్ల నుంచి వసూలు రూ.12 కోట్లు, కోడిగుడ్లు, చిక్కీ సరఫరా నుంచి రూ.80 లక్షలు, అంగన్‌వాడీ పోస్టుల అమ్మకంనుంచి రూ.40 లక్షలు, పోలీస్ స్టేషన్‌ల నుంచి మామూళ్లు రూ.3 కోట్లు.

## సోలార్ ప్లాంట్లు, విండ్ పవర్‌నూ వదల్లేదు

సోలార్, విండ్ పవర్‌కు అనుకూలంగా ఉన్న పత్తికొండ నియోజకవర్గంలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం అనేక పరిశ్రమలను తీసుకురావడం జరిగింది. హొసూరు, పందికోన, దేవనబండ ప్రాంతాల్లో ఏర్పాటైన విండ్ పవర్ ప్లాంట్ల నుంచి రూ.2 కోట్లు వసూలు చేశారు. సోలార్ ప్లాంట్లు కొనసాగాలంటే ఏడాదికి రూ.50 లక్షలు ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యే కుమారుడు రామ్మోహన్‌రెడ్డి బెదిరించినట్లు ఆడియోలా ఉన్నట్లు సమాచారం.

## టూకీగా..

### లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి
### కమల్‌హాసన్ పార్టీ దూరం
**డీఎంకే పార్టీకి మద్దతు**

చెన్నై: ప్రముఖ నటుడు కమల్‌హాసన్ నాయకత్వంలో మక్కళ్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ ఈసారి లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ఆ పార్టీ అధినాయకత్వం ప్రకటించింది. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి మద్దతు ఇవ్వాలని ఎంఎన్ఎం పార్టీ నిర్ణయించుకుంది. ఈ ఎన్నికల్లో తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ అభ్యర్థుల కోసం ఎంఎన్ఎం పార్టీ ప్రచారం చేస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణాచలం వెల్లడించారు. అందుకు ప్రతిఫలంగా, 2025లో ఎంఎన్ఎం పార్టీకి ఒక రాజ్యసభ స్థానం ఖాయమైందని తెలిపారు. ఎంఎన్ఎం చీఫ్ కమల్‌హాసన్ శుక్రవారం చెన్నైలో సీఎం స్టాలిన్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీలో తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొన్నారు.

### అరకులోయలో రోడ్డు ప్రమాదం..
### నలుగురి మృతి

అరకులోయ: అల్లూరి జిల్లా అరకులోయలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. అరకులోయ మండలం గన్నెల రహదారిలో మాదల పంచాయతీ నందివలస గ్రామం వద్ద మూడు బైక్‌లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. అరకులోయ-లోతేరు రహదారిలోని నందివలస గ్రామంలో శుక్రవారం రాత్రి జాతర జరుగుతోంది. ఆ జాతరకు వెళ్లి వస్తున్న రెండు బైక్‌లను అరకులోయ నుంచి వెళుతున్న బైక్ దమ్మగుడి సమీపంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడు సహా నలుగురు మృతి చెందగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చినలబుడు ప్రాంతానికి చెందిన బురిడీ హరి (17), గొల్లూరి అమలాకాంత్ (13) లోతేరు ప్రాంతానికి చెందిన త్రినాధ్ (32), భార్గవ్ (4)లు ప్రమాదంలో మృతి చెందారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

### జాతీయ గీతాలాపనతో
### తిరిగి తెరచుకున్న
### 'రామేశ్వరం కేఫ్'

బెంగళూరు: బాంబుపేలుడు జరిగిన 8 రోజుల తర్వాత బెంగళూరులోని 'రామేశ్వరం కేఫ్' తిరిగి తెరచుకుంది. నిర్వాహకులు శనివారం ఉదయం కేఫ్ పునఃప్రారంభించారు. కేఫ్‌ను తెరవడానికి ముందు కేఫ్ సహ-వ్యవస్థాపకుడు రాఘవేంద్రరావు, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు.

అనంతరం కస్టమర్ల సర్వీసులు ప్రారంభించారు. కేఫ్‌పునఃప్రారంభానికి పెద్ద సంఖ్యలో కస్టమర్లు తరలి వచ్చారు. భారీ క్యూ లైన్ ఏర్పడడంతో బెంగళూరు పోలీసులు అక్కడ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. కాగా కేఫ్‌ను పునర్నిర్మించారు. కొన్ని మరమ్మతు పనులు చేపట్టారు. కస్టమర్లకు సురక్షితమైన వాతావరణం కోసం కొన్ని మార్పులు చేశారు.

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నామని కేఫ్ వ్యవస్థాపకుడు రాఘవేంద్రరావు తెలిపారు. తమ భద్రతా బృందాన్ని పటిష్టం చేస్తున్నామని, సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇచ్చేందుకు మాజీ సైనికులతో కమిటీని కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు.

కాగా ఈ నెల 1న బెంగళూరులోని వైట్‌ఫీల్డ్ ప్రాంతంలో ఉన్న రామేశ్వరం కేఫ్‌లో పేలుడు సంభవించిన విషయం తెలిసిందే.

# ఐఎంజీపై అర్థరహిత ఆరోపణలు

- చంద్రబాబుపై వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని జనం నమ్మరు
- హై కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చిన అంశంపై కొత్తగా బురదజల్లుడు
- తాడేపల్లి జీతగాడు సజ్జల చెప్పేవన్నీ అబద్ధాలే
- జగన్ ఇక సర్దుకోవటమే
- మండిపడ్డ టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి



అమరావతి (చైతన్యరథం): ఐఎంజీ కుంభకోణమంటూ టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ నేతలు చేస్తున్న అర్థరహిత ఆరోపణలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. ఈ విషయమై గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ నాయకుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు, హైకోర్టు డిస్మిస్ చేశాయి.. ఎటువంటి కుంభకోణం లేదని ఏసీబీ కోర్టు, హైకోర్టు స్పష్టంగా చెప్పాయన్నారు. ఇప్పుడు కొత్తగా తాడేపల్లి జీతగాడు సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర వైసీపీ నేతలు తెలంగాణ హైకోర్టు తాజా తీర్పు అంటూ చంద్రబాబుపై బురద జల్లేందుకు అభూతకల్పనలతో దుష్ప్రచారం చేస్తున్నారని పట్టాభి తప్పుబట్టారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం పట్టాభి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వైకాపా నాయకులకు నిరాశ, నిస్పృహలు తారస్థాయికి చేరుకుని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. జగన్ రెడ్డి అత్యంత అవినీతిపరుడని, రాబోయే ఎన్నికల్లో ఆయన్ను ప్రజలు గద్దె దించబోతున్నారనే వాస్తవం గ్రహించే.. చంద్రబాబు నాయుడికి ఏదో ఒక రకంగా అవినీతి మరకలు అట్టించాలని వైకాపా నాయకులు తహతహలాడుతున్నారని పట్టాభి దుయ్యబట్టారు.

### కుంభకోణం లేదన్న ఏసీబీ కోర్టు

ఎప్పుడో 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలనే సదుద్దేశంతో నిబంధనలకు లోబడి ఐఎంజీ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని తప్పుపడుతూ వైసీపీ నాయకులు తాజాగా ఆరోపణలు మొదలెట్టారు. క్రీడలకు సంబంధించి ప్రపంచంలోనే అత్యంత పేరుగాంచిన అమెరికాలోని ఫ్లోరిడా ఐఎంజీ అకాడమీ సహకారంతో మన దేశంలోని ఐఎంజీ అకాడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో ఒప్పందం చేసుకుని హైదరాబాద్ చుట్టు ప్రక్కల చంద్రబాబు భూములు కేటాయించారు. కేటాయించిన భూముల్లో స్టేడియంలు, స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్లు.. క్రీడలకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను ఐఎంజీ భారత అకాడమీ ఏర్పాటు చేసే విధంగా ఒప్పందంలో పేర్కొన్నారు. ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి, ఐఎంజీ భారత్ రూ.700 కోట్ల పెట్టుబడులు పెట్టే విధంగా ఒప్పందం చేసుకుని భూములు కేటాయించారు.

తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దీని వెనుక ఏదో పెద్ద కుంభకోణం జరిగిపోయిందంటూ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డితో హైకోర్టులో పిటిషన్లు వేయించాడు. రాజశేఖర్‌రెడ్డి దర్శకత్వంలో పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసింది. పిటిషనర్లు చెబుతున్నట్లు ఇందులో ఎటువంటి కుంభకోణం జరగలేదని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని ఏసీబీ కోర్టు స్పష్టం చేసిందని పట్టాభి తెలిపారు.

### భూ కేటాయింపుల్లో తప్పులేదన్న హైకోర్టు

దీన్ని వ్యతిరేకిస్తూ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి హైకోర్టుకు వెళ్లగా 2006, ఏప్రిల్ 26న హైకోర్టు న్యాయమూర్తి పీ స్వరూప్‌రెడ్డి ఇచ్చిన తీర్పులో భూ కేటాయింపుల్లో ఎటువంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పుపై పునఃసమీక్షించాల్సిన అవసరం లేదు. కేబినేట్ నిర్ణయాన్ని తప్పుపట్టాల్సిన అవసరం లేదంటూ హైకోర్టు జస్టిస్ స్వరూప్ రెడ్డి ఆ పిటిషన్‌ను కొట్టేశారు. ఐఎంజీ సంస్థ అమెరికాలో నిర్వహిస్తున్న కార్యకలాపాల మాదిరిగానే రాష్ట్రంలో కూడా అంతర్జాతీయ స్థాయిలో క్రీడా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిబంధనల్లో ఉన్నట్లుగా స్వరూప్ రెడ్డి ఇచ్చిన తీర్పులో పేర్కొన్నారు.

#### మాతృసంస్థే స్పష్టంగా చెప్పింది

ఐఎంజీ ఫ్లోరిడా సంస్థతో ఐఎంజీ భారత్‌కు ఎటువంటి సంబంధం లేదంటూ వైకాపా నాయకులు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. ఐఎంజీ భారత్ తమ అనుబంధ సంస్థ అని, ఈ విషయాన్ని నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వద్దకు నేరుగా వచ్చి చెబుతామని అమెరికాలోని మాతృసంస్థ ఐఎంజీ ఫ్లోరిడా పత్రికా ప్రకటన ఇచ్చింది. అమెరికాలో ఉన్నటువంటి ఐఎంజీ ఫ్లోరిడా సహకారంతో హైదరాబాద్ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ టెడ్ మీక్మా, ఐఎంజీ ఈస్ట్ ఛైర్మన్ ఆండ్రూ క్రీగర్ ప్రకటన కూడా ఇచ్చారు. అయినా వాటన్నింటినీ దాచిపెడుతూ.. ఇన్ని పచ్చి అబద్ధాలు చెప్పటానికి సిగ్గుండాలి. ఐఎంజీ ఫ్లోరిడా ఇచ్చిన ఈ స్టేట్మెంట్‌ను సజ్జల రామకృష్ణరెడ్డి తిరస్కరించగలదా అని పట్టాభి ప్రశ్నించారు.

స్పోర్ట్స్ అకాడమీలు, లైఫ్‌స్టైల్ వినోద కార్యక్రమాల కేంద్రాలు నిర్మించాలని ఉందన్నారు. అంతేకాకుండా, ఐఎంజీ కంపెనీ మొదటి దశలో రూ. 500 కోట్లు, రెండోదశలో రూ. 200 కోట్లు, మొత్తంగా రూ.700 కోట్లు ఖర్చు చేయాలంటూ నిబంధనల్లో పొందుపర్చారని తీర్పులో జడ్జి పేర్కొన్నారు. క్రీడలకు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో అమలులో ఉన్న నూతన టెక్నాలజీలతో క్రీడా శిక్షణా సదుపాయాలు ఏర్పాటు చేయాలని, కంపెనీకి ఉన్న అంతర్జాతీయ సంబంధాలను ఉపయోగించి అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లు నిర్వహించాలని కూడా నిబంధనల్లో పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో క్రీడా సదుపాయాలు అభివృద్ధి కోసం ప్రతీ ఏడాది రూ.5 కోట్ల నిధులు ఇచ్చేలా కూడా ఏర్పాటు చేశారు. ఐంఎంజీ సంస్థకు ఇలాంటి అనేక షరతులు పెట్టి చంద్రబాబు భూములు కేటాయించారు. ఇలాంటి షరతులు మనకు కళ్లెదురుగా స్పష్టంగా కనబడుతున్నప్పుడు దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఏ విధంగా అనగలమని జడ్జి తీర్పులో పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఎటువంటి షరతులు పెట్టకుండా సంస్థలకు భూములు ఇచ్చేస్తున్న సందర్భాల్లో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు ఇన్ని షరతులు పెట్టి భూములు కేటాయించి, క్రీడా మౌలిక సదుపాయాల కోసం రూ.700 కోట్లు ఖర్చు చేయాలని నిబంధనలు పెడితే దీన్ని ఏ విధంగా తప్పుపట్టగలం అని తీర్పులో చెప్పారు. అభివృద్ధి కోసం, ఆర్థిక కార్యకలాపాల పరిపుష్టికోసం ప్రభుత్వాలు భూ కేటాయింపులు చేస్తే వాటిని తప్పు పట్టాల్సిన అవసరం లేదు అని స్పష్టంగా హైకోర్టు తీర్పు చెబుతుంటే వైకాపా వారు నిస్సిగ్గుగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పట్టాభి తప్పుబట్టారు.

### తెలంగాణ హైకోర్టు చెప్పిందేమిటి?

మరలా ఇప్పుడు కొత్తగా రెండు రోజుల క్రితం తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చేసిందని.. అవినీతి రుజువైపోయిందని వైసీపీ నాయకులు తెగ నోరు పారేసుకుంటున్నారు. చంద్రబాబు తరువాత ముఖ్యమంత్రి అయిన రాజశేఖర్‌రెడ్డి ఐఎంజీకి కేటాయించిన భూమిని ఏకపక్షంగా రద్దు చేశాడు. ఆ సంస్థ ప్రతినిధులు కలుస్తామని అడిగినా అపాయింట్మెంట్ ఇవ్వలేదు. ఆనాడు రాజశేఖర్‌రెడ్డి భూ కేటాయింపులను రద్దు చేస్తే ఆ అంశంపై ఐఎంజీ భారత్ సంస్థ అప్పటి ఉమ్మడి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దాదాపు 15 ఏళ్ల తర్వాత గత గురువారం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఐఎంజీ భారత్ భూ కేటాయింపుల్లో అవినీతి జరిగిందని ఎక్కడా చెప్పలేదు. ఒక ప్రాజెక్టుకి భూ కేటాయింపులు చేసిన తర్వాత మరలా ఆ భూమిని వెనక్కి తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని మాత్రమే తీర్పు చెప్పింది. దీన్ని వైసీపీ నేతలు వక్రీకరిస్తున్నారు. చంద్రబాబు చేసిన భూ కేటాయింపుల్లో అవినీతి జరిగిందంటూ తెలంగాణ హైకోర్టు చెప్పినట్లు నిరూపించగలరా? ఒకవేళ అవినీతే జరిగితే ఆ రోజు భూ కేటాయింపులు చేసిన ఐఏఎస్ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని తెలంగాణ హైకోర్టు ఎదురు ప్రశ్నించింది. దానికి సమాధానం లేదు. జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధాలని పట్టాభి తోసిపుచ్చారు.

### ఇష్టం వచ్చినట్లు వాగుతున్నారు

వాస్తవాలు ఇలాఉంటే తాడేపల్లి జీతగాడు సజ్జల రామకృష్ణారెడ్డి, వైకాపా నాయకులు ఇష్టం వచ్చినట్లు వాగుతున్నారు. ఎప్పుడో 25 సంవత్సరాల క్రితం ఐఎంజీ భారత్‌తో చేసుకున్న ఒప్పందంలో లక్ష కోట్ల కుంభకోణం జరిగిపోయిందంటూ బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్ ఎంతో విజయవంతగా నిర్వహించి నాటి ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయితో చంద్రబాబు నాయుడు శభాష్ అనిపించుకుంటే నేడు ఆయనపై బురద చల్లుతారా? నాడు చంద్రబాబునాయుడు జాతీయ క్రీడలను సైతం హైదరాబాద్‌లో ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తే ఆయనను శంకిస్తారా? దేశానికి పేరుప్రతిష్టలు తీసుకొచ్చిన నేతపై ఇష్టమెచ్చినట్లు మాట్లాడుతారా? నాడు కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, గచ్చిబౌలీ స్టేడియం లాంటి అనేక స్టేడియంలు చంద్రబాబునాయుడు నిర్మించారు. ఏనాటికైనా భారతదేశంలో ఒలింపిక్ గేమ్స్ నిర్వహించాలని, వాటి కోసం అంతర్జాతీయ స్థాయి క్రీడామౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా చంద్రబాబునాయుడు పనిచేయడం తప్పా అని పట్టాభి ప్రశ్నించారు.

### ఇక సర్దుకోండి..

సజ్జల రామకృష్ణరెడ్డికి సవాల్ చేస్తున్నా. గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును తప్పుబట్టగలవా? అందులోని అంశాలు నిజం కాదని చెప్పే దమ్ము నీకు ఉందా? నిరాధార ఆరోపణలు చేయడం, బురద జల్లడం మీకు మామూలే. ఎన్ని పిచ్చి ప్రయత్నాలు ఎన్ని చేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితుల్లో లేరు. సైకో పావాలి.. సైకిల్ రావాలని ప్రజలు నిర్ణయించుకున్నారు.

ఈ రాష్ట్ర భవిష్యత్తుకి చంద్రబాబు మాత్రమే గ్యారెంటీని, ష్యూరిటీని ఇవ్వగలరని ప్రజలు నమ్ముతున్నారు. ఇప్పటికైనా ఇటువంటి పిచ్చి ప్రయత్నాలు మానుకొని తాడేపల్లి కొంపలో సామాన్లు సర్దుకోండి. మీ టైం అయిపోయింది. మీకు మిగిలింది కేవలం నెల రోజులు మాత్రమే. మరో నెల రోజుల్లో రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని, మీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయబోతున్నారు. ఇక తట్టాబుట్టా సర్దుకోండని పట్టాభి ఎద్దేవా చేశారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### యుద్ధబీరువు!

యుద్ధంలో గుండెలెదురొడ్డినోడు -ఓడినా వీరుడే. గోతులు తవ్వి గద్దెనెక్కాలనుకునే వాడు -ఎప్పటికీ బీరువే.

జనం 'సాక్షి'గా జగన్ -చరిత్రలో బీరువుగా నిలిచిపోనున్నాడా? తన ఓటమి సౌధాన్ని తనే నిర్మించుకుంటున్నాడా? 'జనసే మాటే వినిపిస్తోంది ఆంధ్ర రాష్ట్రంనుంచి. నిజానికి -ఎన్నికల యుద్ధ కాలానికి ఎంతో ముందుగానే కాడి దించేశాడు ప్రభుత్వాధినేత జగన్. రాష్ట్రంలో సాగుతున్న రాక్షసపాలనపై ప్రజాపక్షనేత చంద్రబాబు విరుచుకుపడటమే అందుకు కారణం. 'రా కదలిరా' అంటూ మహోగ్రరూపుడై విపక్షనేత విసిరిన సవాళ్లకు.. నియంత నోట బేలమాటలే బదులయ్యాయి. గద్దెను వీడేందుకు 'సిద్ధ'మంటూ జావగారిన మాటలతో జగన్ ఓటమిని ఒప్పేసుకున్నాడు. విధ్వంస పాలనపై విసుగెత్తిన ఆంధ్రజనం -ప్రతిపక్ష నేతకు పట్టంగట్టేందుకే 'సిద్ధం' అన్నది జగన్‌కు అర్థమైన విషయం. ఒక్కసారి సమరాంగణంలోకి అడుగుపెట్టిన తరువాత -ముగిసే వరకూ యుద్ధం తప్పదు. గుండెలెదురొడ్డే శక్తియుక్తులు లేవని అర్థమైన జగన్ -గోతులు తవ్వే రాతలను వెతుక్కున్నాడు.

'వైసీపీ విముక్తాంధ్ర' నినాదంతో ఎన్నికల క్రతువును ఎదుర్కోడానికి సిద్ధమైన తెలుగుదేశం పార్టీకి జనసేన జత కావడం -జగన్‌ను మరింత బీరువుని చేసింది. రెట్టించిన బలం, ఉత్సాహంతో ఎన్నికల సమరాంగణంలోకి తెలుగుదేశం -జనసేనలు దిగడంతో.. జగన్ పక్షానికి పక్షవాతం వచ్చినట్టయ్యింది. ఏకోన్ముఖ శక్తిగా మారిన చంద్రబాబు, పవన్‌లను చీల్చేందుకు జగన్ .. మైత్రీ విధ్వంస రచనకు పూనుకున్నాడు. అవినీతి మానస పత్రికలో రాసుకొచ్చిన తప్పుడు కథనాలే అందుకు 'సాక్షి'. పొత్తుకాని పొత్తులా కేంద్రం పెద్దలతో సాగిస్తోన్న మైత్రితోనైనా -బాబు పవన్‌లను ఎదుర్కొందామనుకున్న జగన్ ఆశలూ అడియాసలయ్యాయి. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా -జగన్నాటకానికి తెరదించేందుకు కేంద్రంలో అధికారంలోవున్న భారతీయ జనత పార్టీ సైతం.. పాత మిత్రుడితో పొత్తు కుదుర్చుకుంది. వైరిపక్షమంతా ఏకోన్ముఖం కావడంతో -దిక్కుతోచని భయంతో వణుకుతుంది వైసీపీ.

రాష్ట్ర శ్రేయస్సును కోరి భావసారూప్యం కలిగిన వ్యక్తులు, పార్టీలు ఒక తాటిపైకి రావడమే -వైసీపీలో ప్రస్తుత భయానికి కారణం. ప్రతిపక్షాలు జట్టుకడితే ఓటమి తప్పదని గ్రహించిన జగన్ -సాక్షి రాతలతో గోతులు తవ్వడం మొదలుపెట్టాడు. అహాన్ని రెచ్చగొట్టే అర్థంలేని కథనాలను వండివార్చి.. భావసారూప్యతకు బీటలుకొట్టే కుట్రకు తెరలేపాడు. సాక్షి కథనాలు పుంఖాను పుంఖాలయ్యాయి. కాపు వర్గీయులతోనే కాపు వర్గాన్ని రెచ్చగొట్టింది. దమ్ముంటే ఒంటరిగా పోటీ చేయాలంటూ తెదేపా, జనసేన అధిపతులకు సవాళ్లు విసిరింది. పొత్తుల్లోని నైతికతను ప్రశ్నిస్తూనే.. అనైతిక కథనాలను వండివార్చే పరిస్థితికి దిగజారింది. ఎంతమంది కలిసొచ్చినా.. సింహం సింగిల్‌గానే పోరాడుతుందని డాంబికాలు పలికిన జగన్ -పొత్తుపాలను విరగ్గొట్టేందుకు విషపు రాతలను మరింత ప్రోత్సహించాడు. ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చుకుంటూ.. పవన్ కల్యాణ్‌పై వ్యక్తిత్వ హననానికీ పాల్పడ్డాడు. పవనే ముఖ్యమంత్రి కావాలని, పవన్‌ను చంద్రబాబు మోసం చేస్తున్నాడని పవన్ సామాజిక వర్గీయులను రెచ్చగొట్ట చూశారు. ఇటు విపక్ష నేతనూ సాక్షి రాక్షస రాతలు టార్గెట్ చేశాయి. పొత్తుకోసం బీజేపీ ముందు మోకరిల్లుతున్నారని, ఒంటరిగా పోటీ చేసే ధైర్యం చంద్రబాబు కోల్పోయారని.. ఇలా వండివార్చిన విషపు రాతలెన్నో 'సాక్షా'త్కరించాయి. కాకపోతే -ఇవేవీ చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య కుదిరిన నైతిక మైత్రిని ఛేదించలేకపోయాయి. పొత్తులు చెడగొట్టడానికి పన్నిన కుయుక్తులు సత్ఫలితాలు ఇవ్వకపోవడంతో -స్వయంగా తానే రంగంలోకి దిగాడు జగన్. పలుమార్లు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేశాడు. బీజేపీ పెద్దల ముందు మోకరిల్లాడు. తెదేపా -జనసేనతో బీజేపీ జత కట్టకుండా అడ్డుకోడానికీ ముఖ్యమంత్రి స్థాయి దిగజారి చేయకూడని పనులన్నీ చేశాడు. ప్రత్యర్థి శిబిరంతో బీజేపీ చేయి కలిపితే -ఎన్నికల అక్రమాలు, అరాచకాలు, అధికార దుర్వినియోగానికి అడ్డుకట్టపడుతుందన్నది జగన్ భయం. ఇన్ని చేసినా -పొత్తును అడ్డుకోడానికి వైసీపీ కుట్రలు పారలేదు. చివరిగా.. తెలుగుదేశం -జనసేన -భారతీయ జనతా పార్టీలు కుదుర్చుకున్న పొత్తు అనైతికమంటూ వైసీపీ పక్షం -జాలి మాటలతో జనం ముందుకొచ్చేందుకు 'సిద్ధ'మవుతోంది. అందుకు -నేడు నిర్వహించనున్న మేదరమెట్ల సభే వేదికకానుంది.

ప్రజాస్వామ్యంలో పొత్తులు అత్యంత సహజం. ఇది ఆయా పార్టీల అంతర్గత వ్యవహారం. భయంతో వణుకుతున్న వైసీపీ -పొత్తులను ప్రశ్నించటం ప్రజాస్వామ్యాన్ని పరిహసించటమే. తెదేపా, జనసేన, బీజేపీ పొత్తుతో -రాష్ట్ర ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రాష్ట్రంలో విధ్వంస పాలనకు చరమగీతం పాడి అభివృద్ధికి బాటలు పడటం -పొత్తు విత్తునుంచే మొదలవుతుందన్న భావన ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. 'బీరువు యుద్ధానికి అనర్హుడు'. జగన్ చర్యల అందుకు 'సాక్షీ'భూతం!

## మాటకు మాట



**సీఎం జగన్‌ను ఎదుర్కోలేక టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు పెట్టుకున్నాయి: గుడివాడ అమర్‌నాథ్**



కా.మే:ఛ, గుడ్డూ.. గాడిదముందు పగులకొట్టు. గాడ్దెల్లా ముందు కాదు.

**గు.అ: వైఎస్సార్సీపీ వినా అన్ని పార్టీలతో బాబు పొత్తు పెట్టుకున్నారు.**

కా.మే: గుడ్డివాడా.. పొత్తులనేవి పార్టీలతోనే పెట్టుకుంటారు, పురుగులతో కాదు.

**గు.అ: చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదు**

కా.మే: ఆమ్లెట్‌కి అలవాటుపడి.. ఆలోచించలేకపోతున్నావ్. జోగులన్న ఒంటరి. చచ్చినట్టు ఒంటరిగానే పోటీచేయాలి. చంద్రబాబు ఒంటరికాదు, అందరివాడు. ఎంతమందైనా కలుస్తారు, కలుపుకుంటారు.

**గు.అ: బీజేపీకి ఓటు వేస్తే జగన్‌కు ఓటేసినట్లేనని గతంలో చంద్రబాబు మాట్లాడారు.**

కా.మే: పోనీ ఇప్పుడూ అలానే అనుకో. వైసీపీ వాళ్లనూ బీజేపీకే ఓటు వేయమను. జగన్‌కు వేసినట్లేగా..

**గు.అ: పొత్తుల గురించి ఆలోచించాల్సిన సమయం మాకు లేదు.**

కా.మే: ఓటమిగురించి ఆలోచించడమే సరిపోతున్నట్టుంది..

# చంద్రన్నతోనే సాధికారత

**మహిళలను మహారాణులుగానూ, మహాశక్తులుగానూ తీర్చిదిద్దాలన్నది చంద్రబాబు సంకల్పం. తెదేపా ప్రకటించిన సూపర్ సిక్స్, మహాశక్తి సహా పలు సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన ఆ కోణం నుంచి జరిగిందే. 'తల్లికి వందనం' పేరిట ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఏడాదికి రూ.15,000 ఇవ్వనున్నారు. "అడబిడ్డ నిధి" కింద 18 ఏళ్లు నిండిన స్త్రీలకు నెలకు రూ.1500 అందిస్తారు. దీపం పథకం కింద అర్హత ఉన్న ప్రతి మహిళకు ఏడాదికి 3 సిలిండర్లు,"ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టికెట్ లేని ఉచిత ప్రయాణం కల్పించాలని సంకల్పించారు. అలాగే ఆడబిడ్డల కోసం 'కలలకు రెక్కలు' కార్యక్రమానికి టీడీపీ అధినేత చంద్రబాబు శ్రీకారం చుట్టారు. చంద్రబాబుతోనే మహిళా సాధికారత అని చెప్పడానికి ఇవి 'మెచ్చు'తునకలే!**







మహిళా సంక్షేమం, మహిళా భద్రత అంశాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు కంటితో నవ్వి నొసలతో వెక్కిరిస్తున్నట్టుగా ఉంది. మాటల్లో నా అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ రెడ్డి చేతల్లో వారిని నట్టేట ముంచుతున్నాడు. తాను మహిళా ఉద్ధారకుడిగా ప్రతి సభలో ముఖ్యమంత్రి గొప్పలు చెప్పుకోవడం, జగన్‌రెడ్డివంటి గొప్ప సంస్కరణవాది ప్రపంచంలోనే లేనట్టు వైసీపీ నేతలు కీర్తించడం సిగ్గుచేటు. మహిళా సంక్షేమానికి చంద్రబాబు అమలు చేసిన 22 పథకాలను నిర్లక్ష్యంగా రద్దు చేసిన జగన్‌రెడ్డి మహిళా ద్రోహి కాక మరేమిటి? తల్లిని గెంటేసి, తోడబుట్టిన చెల్లెళ్ల కన్నీటికి కారణమైన జగన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలందరినీ ఉద్ధరిస్తాననడం నేతిబీరకాయలో నెయ్యి చందం. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం తెలుగుదేశం పార్టీ. మహిళాభ్యుదయానికి పాటుపడిన సామాజిక సంస్కర్త ఎన్టీఆర్. ఎన్టీఆర్ రాజకీయాల్లో మహిళలకు 9శాతం రిజర్వేషన్లు కల్పించగా ఆయన ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగాలు, కళాశాలల్లో యువతులకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. మహిళల పేరిట ఇళ్ల స్థలాలు, పట్టాలు, రుణాలిచ్చారు. మహిళా పోలీసు స్టేషన్లు, ఫ్యామిలీ కోర్టులు, మహిళా కోర్టులు తెలుగుదేశం హయాంలో ఏర్పాటు చేసినవే. ఒక దళిత మహిళను అసెంబ్లీ స్పీకర్‌గా నియమించడం ద్వారా పాలనా విధానాల్లో ప్రతిభకే ప్రాధాన్యత ఇస్తానని చంద్రబాబు నిరూపించారు. చంద్రన్న డ్వాక్రా సంఘాలను నెలకొల్పి కోటిమంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు. దీపం పథకం తెచ్చి 65 లక్షలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఇప్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. మరి జగన్‌రెడ్డి చేసిందేంటి? చేయూత పేరుతో 45 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్ ఇస్తానని నిలువునా మోసం చేశాడు. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానంటూ ఆసరా పేరుతో టోకరా వేశాడు. సున్నా వడ్డీ కింద చంద్రబాబు ఇచ్చిన రూ.5 లక్షల రాయితీని రూ.3 లక్షలకు కుదించి డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ద్రోహం చేశాడు. అభయహస్తం నిధులు కొట్టేశాడు. నిత్యావసర ధరలు పెంచి పేద, మధ్యతరగతిపై మోయలేని భారం మోపాడు. పన్నులు, చార్జీల మోతతో అన్ని వర్గాలను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీశాడు. నాశిరకం మద్యంతో 35 లక్షలమంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. అందులో 30 వేల మంది అకాలమృత్యువాత పడ్డారు. నాశిరకం మద్యం ద్వారా మహిళల మాంగల్యాలు మంటగలుపుతున్నాడు జగన్ మహిళా రక్షణే కాదు.... మహిళా భద్రతనూ గాలికొదిలేశాడు. మహిళల భద్రత విషయంలోనూ చంద్రబాబు గారు పటిష్టమైన చర్యలు తీసుకుని వరకట్నం, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, అక్రమ రవాణా తదితర నేరాలకు అడ్డుకట్ట వేస్తే జగన్‌రెడ్డి ఏపీని అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేశాడు. ఈ ఐదేళ్లలో మహిళపై 2 లక్షలకు పైగా నేరాలు జరిగాయంటే పరిస్థితి ఎంత ప్రమాదంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏకంగా ముఖ్యమంత్రి నివాస ప్రాంతం డ్రగ్స్ కేంద్రంగా తయారైంది. సీఎం ఇంటి పక్కనే ఎస్సీ యువతిని గ్యాంగ్ రేప్ జరిగి మూడేళ్లయినా ఇంతవరకూ నిందితుడు వెంకటరెడ్డిని పట్టుకోలేదు. ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు.

మహిళా పక్షపాతి అయిన చంద్రబాబు అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్, మహాశక్తి సహా పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేయనున్నారు. మహిళలను మహాశక్తులుగా మార్చేందుకు హామీ ఇచ్చిందే మహాశక్తి పథకం. తల్లి పేరు ముందు పెట్టుకుని పాలించిన గౌతమీపుత్ర శాతకర్ణి స్ఫూర్తిగా 'తల్లికి వందనం' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఏడాదికి రూ.15,000, "అడబిడ్డ నిధి" కింద 18 ఏళ్లు నిండిన స్త్రీలకు నెలకు రూ.1500, దీపం పథకం కింద అర్హత ఉన్న ప్రతి మహిళకు ఏడాదికి 3 సిలిండర్లు,"ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టికెట్ లేని ఉచిత ప్రయాణం కల్పించాలని సంకల్పించారు. అలాగే ఆడబిడ్డల కోసం 'కలలకు రెక్కలు' కార్యక్రమానికి టీడీపీ అధినేత చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఇంటర్ విద్యను పూర్తి చేసుకున్న ఆడబిడ్డలు పైచదువుల కోసం రుణాలు తీసుకుంటే ప్రభుత్వమే పూచీకత్తుగా ఉండటంతోపాటు కోర్సు కాలానికి ఋణంపై వడ్డీ కూడా భరిస్తుంది. జగన్‌రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఆడబిడ్డలు నమ్మడానికి సిద్ధంగా లేరు. తమ ఓటు ద్వారా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారు. మహిళలను తోబుట్టువులా భావించే తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించబోతున్నారు.

-భారతి

**అక్కచెల్లెమ్మలకు జగన్ చేసిన సాయంకంటే చేసిన ద్రోహమే ఎక్కువ. చేయూత పేరుతో 45 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్ ఇస్తానని నిలువునా మోసం చేశాడు. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానంటూ ఆసరా పేరుతో టోకరా వేశాడు. సున్నా వడ్డీ కింద చంద్రబాబు ఇచ్చిన రూ.5 లక్షల రాయితీని రూ.3 లక్షలకు కుదించి డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు అన్యాయం చేశాడు. అభయహస్తం నిధులు కొట్టేశాడు. నిత్యావసర ధరలు పెంచి పేద, మధ్యతరగతిపై మోయలేని భారం మోపాడు. పన్నులు, చార్జీల మోతతో అన్ని వర్గాలను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీశాడు. నాశిరకం మద్యంతో 35 లక్షలమంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. అందులో 30 వేల మంది అకాలమృత్యువాత పడ్డారు. ఆయా కుటుంబాలు అన్యాయమైపోయాయి. మహిళా సాధికారతకు ఇలా కదా జగన్ తూట్లు పొడిచాడు.**

# జగన్‌కు ఒక్క ఛాన్స్ ఇచ్చి ప్రజలు మోసపోయారు

- మరొక ఛాన్స్ ఇస్తే బతుకు భారమే
- పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్



నెల్లూరు (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చి ప్రజలు మోసపోయారని, తీవ్రంగా నష్టపోయారని, మరొక ఛాన్స్ ఇస్తే రాష్ట్ర ప్రజల బతుకు భారమేనని పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్ అన్నారు. నగరంలోని 54 వ డివిజన్ లోని బర్మాషాల్ గుంట లో అబ్దుల్ అజీజ్ బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి నారాయణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన చేస్తూ అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారని రాష్ట్రానికి ఇర్రిపేరబుల్ డ్యామేజ్ చేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ని ఓడించకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, రాష్ట్ర ప్రజల జీవితాలు బాగుపడాలంటే టీడీపీ జనసేన కూటమి అధికారంలోకి రావాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జహీర్ బాషా, షాహిద్, ఇబ్రహీం, మహబూబ్ బాషా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# 20వ తేదీన చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

- "శంఖారావం" కార్యక్రమం బూత్ ఇంచార్జెస్, నాయకులు డోర్ టు డోర్ పూర్తి చేయాలి : నల్లమిల్లి



అనపర్తి (చైతన్యరథం): ఈ నెల 20వ తేదిన జరుగబోయే చంద్ర బాబును పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలో ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో అనపర్తి, బిక్కవోలు, పెదపూడి మండలాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులకు "శంఖారావం"కార్యక్రమం డోర్ టు డోర్, బాట్ రిజిస్ట్రేషన్స్" పై అవగాహన సదస్సు మరియు అనపర్తి నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశమై అనపర్తి నియోజకవర్గ టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చర్చించారు. ఈ సమావేశంలో అనపర్తి నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు,అనపర్తి, బిక్కవోలు, పెదపూడి మండలాల క్లస్టర్,యూనిట్, బూత్ ఇంచార్జెస్లు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చీకటి పాలనకు స్వస్తి పలకేందుకు

# ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

- టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల ద్వారా రాష్ట్రంలో నెలకొన్న చీకటి పాలనకు స్వస్తి పలికేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఏలూరు 20వ డివిజన్ నరసింహారావు పేట, ఏలూరు మార్కెట్ యార్డుల్లో శనివారం నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రలో బడేటి చంటి ప్రజలను కలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా హమాలీలను ఆప్యాయంగా పలకరిస్తూ వారు ఎదుర్కొంటున్న ఇబ్బందు లను తెలుసుకున్నారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆరా తీశారు.

ఈ సందర్భంగా ఆయన టీడీపీ, జనసేన కూటమి అధికారులకు వస్తే అమలు చేసే ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. బడేటి చంటి మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరకు వస్తున్న కొద్దీ ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని, వైసిపి ప్రభుత్వ ధమనకాండపై ప్రతి ఒక్కరూ చైతన్యవంతులయ్యారని చెప్పారు. సైకో జగన్ రాక్షస పాలన మళ్లీ రాకూడదన్న దృఢ నిశ్చయం ప్రజల్లో కనపడుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతృప్తిగా లేదని బడేటి చంటి విమర్శించారు. వ్యాపారస్తులను కూడా బెదిరిస్తూ వారు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే అవకాశం లేకుండా చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల కార్మికుల జీవితాలను ఛిద్రం చేశారని, కష్టపడే వారికి కూడా పని లేకుండా చేశారని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ జీవించేలా పరిస్థితులు మారాలంటే టీడీపీ - జనసేన అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మహిళలకు టీడీపీ తొలి నుంచి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రస్తుతం మహిళల కోసం కలలకు రెక్కలు పేరుతో సరికొత్త పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ ఆడబిడ్డా ఇంటికి పరిమితం కాకూడదనే ఉద్దేశంతో చదువు కోసం ఈ కొత్త పథకాన్ని టిడిపి జనసేన కూటమి ప్రకటించిందన్నారు. ఇంటర్ పూర్తి చేసుకున్న మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే ఉన్నత చదువులకు బ్యాంకు రుణానికి టిడిపి జనసేన కూటమితో ఏర్పడే కొత్త ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుంది అన్నారు. వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో కొనసాగుతున్న నియంత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బడేటి చంటి హితవు పలికారు.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ నాగేశ్వరావు, డివిజన్ ఇంచార్జ్ కప్పా ఉమా, మాజీచైర్మన్ పూజారి నిరంజన్, క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్,రెడ్డి నాగరాజు, గవ్వ నారాయణరావు,అక్కయ్య చౌదరి, ప్రసాద్, బాబ్జి, శ్రీరామ్, వాసు, రామక్రిష్ణ, కొండలరావు, గాంధీ, సాగర్, రాజా మరియు టీడీపీ నాయకులు,మార్కెట్ యార్డ్ వార్తకులు, హమాలీలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ సత్యానందం వైసీపీకి రాజీనామా, టీడీపీలో చేరిక

- టీడీపీ కండువాతో స్వాగతం పలికిన జ్యోతుల



జగ్గంపేట(చైతన్యరథం) : జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో నెహ్రూ స్వగృహం నందు కిర్లంపూడి మండలం శృంగారాయిని పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ డైరెక్టర్ తిరుమల సత్యానందం, పోకల సీతమ్మ, పోకల బాబురావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నెహ్రూ తెలుగుదేశం పార్టీ కండువాలతో సాగర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యానందం మాట్లాడుతూ.. ఒక్కసారి అవకాశం ఇవ్వండి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తాను అంటూ జగన్ చెప్పిన మాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే అధికారం చేపట్టి ఐదు సంవత్సరాల కావస్తున్నా ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చి అభివృద్ధిని గాలికి వదిలేసి రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టిన జగన్ రెడ్డి పై అన్ని వర్గాలు అసహ్యించుకుంటున్నాయని రేపు రాబోయే రోజుల్లో టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వం కోసం ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని జ్యోతుల నెహ్రూ లాంటి నాయకుడు ఈ నియోజకవర్గానికి అవసరమని ఆయన నాయకత్వంలో పనిచేయడానికి మేమందరం ఈరోజు టిడిపిలో జాయిన్ అవుతు న్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి గోడె బాల, సర్పంచ్ పట్టు చంటిబాబు, ఎంపీటీసీ సభ్యులు గరగ గోవిందు, ఉప సర్పంచ్ బొజ్జపు శ్రీను, అల్లు మల్ల వెంకన్న, బొజ్జపు నాగేశ్వరరావు, అల్లు మల్ల బాబి, గోడే బాసు, పాల్గొన్నారు.

# ఘనంగా కేశినేని వెంకయ్య వర్ధంతి వేడుకలు

- ఎన్టీఆర్ భవన్‌లో నివాళులర్పించిన కేశినేని శివనాథ్
- వెంకయ్య సేవలు కొనియాడిన నాయకులు



విజయవాడ (చైతన్యరథం) : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, విజయవాడలో తెలుగు దేశం పార్టీ అభివృద్ధి చేసేందుకు కేశినేని వెంకయ్య ఎంతో కృషి చేశారు. దళితులకు, పేద ప్రజలకు అండగా తెలుగుదేశం వుందనే నమ్మకం కలిగించే ందుకు.. దళితులను ప్రోత్సహించేందుకు వెంకయ్య తన ఎమ్మెల్యే సీటును కూడా త్యాగం చేశారు. వెంకయ్య ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటూ..తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) చెప్పారు. శనివారం కేశినేని వెంకయ్య వర్ధంతి వేడుకలు గురునానక్ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్ ముందుగా వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం శివనాథ్ మట్లాడుతూ వెంకయ్య గారు విజయవాడ అర్బన్ తెలుగుదేశం పార్టీ ఫౌండర్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. ఎన్టీఆర్ కి అండదండగా, చేదోడు వాదోడుగా నిలిచాడు. విజయవాడలో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. 1983 లో ఎన్టీఆర్ గారు వెంకయ్యకి విజయవాడ వన్ టౌన్ టిక్కెట్ ఇస్తే...తనకి కాదని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన బి.ఎస్.జయరాజ్‌కి టిక్కెట్ ఇప్పించి..గెలిపించాడు. దళితులను ప్రోత్సాహించాలన్న ఉద్దేశ్యంతో ఎన్టీఆర్,అంబేద్కర్ ఆశయాలకు ఆచరిస్తూ వెంకయ్య గారు ఆ నిర్ణయం తీసుకుని ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. ట్రాన్స్ పోర్ట్ రంగంలో విశేష కృషి చేసిన వెంకయ్య..కార్మికులకు నిత్యం అండగా వుంటూ వారి సమస్యలను పరిష్కరించేవారు. వెంకయ్య ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని శివనాథ్ తెలిపారు.

# నెల్లూరు రూరల్ వైసీపీకి మరో షాక్

నెల్లూరు (చైతన్యరథం): దొంతలి గ్రామ వైసీపీ కీలక నేత చండి శంకరయ్య యాదవ్ వారి సతీమణి ఎంపీటీసీ సభ్యురాలు చండి.అరుణమ్మ మరియు వారి సహచరులు నేడు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా చండి. శంకరయ్య యాదవ్ మాట్లాడుతూ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సామాన్య ప్రజలకి నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తి అని తన వెంట నడిచే కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కాపాడుకుంటాడని అందుకే ఎన్నికలు సమీపిస్తున్న వేళ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి అండగా నిలవాలని తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని చెప్పారు.



# బొప్పూడిలో ఎన్డీఏ కూటమి భారీ బహిరంగ సభ: ప్రత్తిపాటి

## 17న చిలకలూరిపేట సభకు నేతలు రాక

**చిలకలూరిపేట (చైతన్యరథం):** తెదేపా-జనసేన-భాజపా మేనిఫెస్టో విడుదల సభ ఈ నెల 17న చిలకలూరిపేట మండలం బొప్పూడిలో నిర్వహించాలని ఉమ్మడి నాయకత్వం నిర్ణయించింది. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో చేరిన తర్వాత జరగబోయే మేనిఫెస్టో విడుదల బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 10 లక్షల నుంచి 15 లక్షలమంది హాజరవుతారనే అంచనాతో సభా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బొప్పూడి సమీపంలో 100 నుంచి 150 ఎకరాల ఖాళీ స్థలాన్ని గుర్తించామని.. ఈ స్థలం బహిరంగ సభకు అన్నివిధాలా అనువుగా ఉందని తెలుగుదేశం, జనసేన నేతలు నిర్ధయించారు. సభా స్థలికి సంబంధించి రైతులతో మాట్లాడి ఎల్లుండి నుంచి పనులు ప్రారంభిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. ఈ సభకు ప్రధాని నరేంద్రమోదీతో పాటు తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధినేత పవన్ హాజరవుతారని పుల్లారావు తెలిపారు. సభా ఏర్పాట్లకు మూడు పార్టీల నేతలు పరస్పరం సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. తెదేపా- జనసేన-భాజపా ఉమ్మడిగా ఈ నెల 17న చిలకలూరిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభా స్థలాన్ని తెదేపా, జనసేన పార్టీల నేతలు పరిశీలించారు. తెదేపా నేతలు ప్రత్తిపాటి పుల్లారావు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, నరసరావుపేట తెదేపా ఇన్‌ఛార్జి చదలవాడ అరవిందబాబు, పెందుర్తి వెంకటేష్, చదలవాడ అరవిందబాబు, దామచర్ల సత్య, గంటా గౌతమ్, పరుచూరి కృష్ణ, జనసేన నేతలు గాదె వెంకటేశ్వరరావు, తోట రాజా రమేష్, తదితరులు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి స్థలాలను తెదేపా-జనసేన రాష్ట్ర బృందం పరిశీలించింది. బొప్పూడి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి గుడి సమీపంలో సభకు అవసరమైన స్థలాన్ని గుర్తించి ఖరారు చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎన్డీఏలో చేరడాన్ని వైకాపా జీర్ణించుకోలేకపోతుందని విమర్శించారు. జగన్‌లో అప్పుడే ఓటమి భయం మొదలైందని... మూడు పార్టీల మధ్య విభేదాలు సృష్టించే దుర్బుద్ధితో సాక్షి మీడియా వ్యవహరిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. వైకాపా నేతలు, సాక్షి ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ఎన్డీఏ కూటమికి ప్రజా ఆశీర్వాదం లభిస్తుందని ప్రత్తిపాటి ధీమా వ్యక్తం చేశారు. మేనిఫెస్టో సభ తర్వాత వైకాపా అభ్యర్థులు పోటీ నుంచి జారుకునే అవకాశం ఉందని ఆయన జోస్యం చెప్పారు. వైకాపా దురాలోచన చేసినా, ఎన్ని విషప్రచారాలు చేసినా రాష్ట్ర శ్రేయస్సు కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం మూడు పార్టీలు కలిసే పోటీ చేస్తాయని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి ఏపీని సర్వనాశనం చేశారనే సమాచారం ఢిల్లీ పెద్దలకు ఉందన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ ముందుకు తీసుకెళ్లాలంటే తెదేపా, జనసేన, భాజపా తప్ప మరో మార్గం లేదని ప్రజలు కూడా ఒక నిర్ణయానికి వచ్చారన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసమే తెలుగుదేశం, జనసేన పార్టీలు ఎన్డీఏలో చేరాయని ఆయన తెలిపారు. జగన్ చేసిన అప్పులు తీర్చడం, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు నరేంద్ర మోదీ సహకారం రాష్ట్రానికి అవసరమన్నారు. 2014లో చిలకలూరిపేటలో నిర్వహించిన సభను మించి మళ్లీ సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటించే చిలకలూరిపేట సభ చరిత్రలో లిఖించబడుతుందని ప్రత్తిపాటి వెల్లడించారు.



**ఒక్క అవకాశమంటూ రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి సర్వనాశనం చేశారు: వేపాడ**

ఓదార్పు పేరిట ఒక్క అవకాశమని రాష్ట్రమంతా తిరిగి జనాన్ని నమ్మించిన జగన్‌రెడ్డి ఆ తర్వాత రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు విమర్శించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ వైకాపా ప్రభుత్వం మళ్లీ రాకూడదని.. ఏపీ భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో మొదటి నుంచి పవన్‌కల్యాణ్ వైకాపా వ్యతిరేక ఓట్లు చీలకూడదని మాట మీద ఉంటూ తెదేపాకు మిత్రపక్షంగా ఉంటూ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారని అన్నారు. ఏపీ భవిష్యత్తు బాగుండాలంటే తెదేపా-జనసేన-భాజపా కూటమిని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. మూడు పార్టీల కలయికను జగన్ పరివారంలో కలవరం మొదలైందని, చిలకలూరిపేట ఉమ్మడి సభ తర్వాత ఆ పార్టీ పోటీ నామమాత్రం అవుతుందన్నారు. 17న జరిగే మేనిఫెస్టో సభ ద్వారా రాష్ట్రాభివృద్ధికి భవిష్యత్తు మార్గదర్శనం చూపిస్తామన్నారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను కూడా ఈ సభలో వెల్లడిస్తామని చిరంజీవిరావు తెలిపారు.

**గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు**

తెలుగుదేశం-జనసేన-బీజేపీ ఉమ్మడి సభను విజయవంతం చేయాలని గాదె వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సభ ద్వారా అధినేతలు ఒక సందేశం ఇస్తారని వెల్లడించారు. సిద్ధం సభలకు బలవంతంగా జనాన్ని తరలిస్తున్నారని విమర్శించారు. ప్రతీ గ్రామానికి ఆర్టీసీ బస్సులను పంపించి మస్టర్లు వేయించుకొని అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలతో పాటు సిబ్బంది మొత్తాన్ని తరలిస్తున్నారని విమర్శించారు. లక్షకు మంచి సిద్ధం సభలకు జనం వచ్చే పరిస్థితి లేదన్నారు. ఆర్టీసీ బస్సులను వైకాపా సభలకు తీసుకెళ్లినా తమ సభకు అంతకూ మించి జనం స్వచ్ఛందంగా తరలివస్తారని అన్నారు. వైకాపా ఎన్ని సిద్ధం సభలు పెట్టినా జనం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారన్నారు. ప్రజల సొమ్ముతో జగన్‌రెడ్డి ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్ర యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ మూడు పార్టీలు కలిశాయని చెప్పారు. తెలుగుదేశం-జనసేన-బీజేపీ పొత్తును స్వాగతించడమే కాకుండా పెద్దఎత్తున ఆశీర్వదించాలని ఆయన కోరారు.

**జనసేన నేత తోట రాజా రమేష్**

తెలుగుదేశం-జనసేన-బీజేపీ పొత్తు ఖరారైన తర్వాత నిర్వహించబోతున్న తొలి బహిరంగ సభను చరిత్రలో నిలిచిపోయేలా చేస్తామని నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ తెలిపారు. రాష్ట్రంలోనే అతిపెద్ద సభగా ఇది నిలిచిపోతుందని అన్నారు. ఒక్క అవకాశమంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని మండిపడ్డారు. 135కిపైగా స్థానాల్లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయఢంకా మోగించబోతుందని జోస్యం చెప్పారు. పాలనలో వైఫల్యం చెందిన వైసీపీని ఇంటికి సాగనంపేందుకు ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారన్నారు.

## అభివృద్ధి-సంక్షేమం సమానంగా చూసే నాయకుడు చంద్రబాబు

**- నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి**



**పొద్దుటూరు (చైతన్యరథం):** చంద్రబాబు నాయుడు అభివృద్ధి-సంక్షేమం రెండూ సమానంగా చూసే నాయకుడని టీడీపీ ఇన్చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి డా.జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. రాబోయే ప్రభుత్వంలో మహిళలకు సంక్షేమం కోసం పెద్దపీట వేస్తూ మహాశక్తి ద్వారా మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చే పథకాలను ప్రవేశపెట్టి, అదే విధంగా మహిళా దినోత్సవం సందర్భంగా "కలలకు రెక్కలు" అన్న కొత్త పథకంతో ప్రతిభ ఉండి ఆర్థిక పరిస్థితుల వల్ల ఉన్నత చదువులు చదవలేని ఆడపిల్లల కోసం ఈ పథకం ప్రవేశపెట్టి వారి ఉజ్వల భవిష్యత్తుకి తోడ్పాటును అందించబోతున్నారని సాయంత్రం పొద్దుటూరు పట్టణం ఆరో వార్డులో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో ప్రజలకు పొద్దుటూరు టీడీపీ ఇన్చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి డా.జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తొట్టంబేడు నుంచి టీడీపీలోకి భారీ చేరికలు



**శ్రీకాళహస్తి (చైతన్యరథం):** నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈరోజు తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీకి సంబంధించి సీనియర్ వైసీపీ నాయకులు చిల్లకూరు చెంగారెడ్డి,వార్డు మెంబర్ మందా సుబ్రహ్మణ్యం,కొప్పుల గురునాధం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చేస్తున్న అన్యాయాలు, అరాచకాలు చూడలేక, గోపాలన్న పాలనకోసం టీడీపీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిరాజా నాయుడు, వెంకటాచలం, ప్రతాప్, బాలాజీ, బాబు రెడ్డి, వెంకటయ్య, మణి, సురేష్, వేణు రెడ్డి, చిట్టాతురు సుబ్రహ్మణ్యం, రామచంద్రయ్య,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొల్లలగుంట అగ్ని ప్రమాద బాధితులను పరామర్శ

**- బియ్యం, నిత్యవసర వస్తువులు, నూతన వస్త్రాలు అందించిన జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట (చైతన్యరథం):** మండలం గొల్లలగుంట గ్రామానికి చెందిన ఏ దూరి అప్పారావు పూరిపాక ఈనెల 7వ తేదీ గురువారం రాత్రి కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయి సుమారు 5 లక్షల ఆస్తి నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆ కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు, బట్టలు అందించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ పేద కుటుంబం అయినటువంటి అప్పారావు పూరిపాక కాలిపోయి ఆ కుటుంబం నిరాశ్రయులు అయ్యారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకునే ఆర్థిక సహాయంతో పాటు నూతన గృహము నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కుంచే తాతాజీ, పాలచర్ల సత్యనారాయణ, తిరుమల రాజు మురళి రాజు, కలిదిండి రాజశేఖర్, కులుకులూరి కృష్ణంరాజు, రాయుడు గోవిందు, బద్ది సురేష్, రాయి సాయి, సిహెచ్ ఈశ్వరరావు, టీ. రఘువర్మ, తదితరులు పాల్గొన్నారు.

## 32 రోజులుగా అన్న క్యాంటీన్ కొనసాగిస్తున్న సామకోటి

**– ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దరాసు సుబ్రహ్మణ్యం**

**పుట్టపర్తి (చైతన్యరథం):** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రంలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించి ఐదు రూపాయలకి పేద ప్రజలకు కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూత వేయడంపై, మూతపడ్డ అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించి... అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో 32వ రోజుకు చేరుకున్న శుభ సంధర్భంగా తేదేపా సీనియర్ నాయకుడు, ఆదర్శ విద్య సంస్థల అధినేత పెద్దరాసు సుబ్రమణ్యంని మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన సత్యసాయిల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఈ సందర్భంగా పత్రిక ముఖంగా శనివారం వారు మాట్లాడుతూ...వ్యవస్థను మార్చాలని రాజకీయాల్లోకి వచ్చిన అన్న నందమూరి తారక రామారావు పేదవానికి కూడు, గూడు, నీడ అనే నినాదంతో ఎన్ని సంక్షోభాలు ఎదురైనా పేదవారి సంక్షేమం కోసం పాటుపడ్డారని అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో ప్రతి పేదవాని ఆకలి తీర్చుట కోసం తక్కువ ధరకే నాణ్యమైన భోజనాన్ని అందించాలనే అన్నా క్యాంటీన్ల ద్వారా అందించిన ఘనత నారాచంద్రబాబు నాయుడుదని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్లు తీసివేయడం పేదవాడి కడుపు కొట్టడం దురదృష్టకరమని, పేదవారికోసం అన్న క్యాంటీన్లు ఆనాడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారనే ఈనాడు వైసీపీ అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను నాశనము చేయడం హేయనీయమైన చర్య అని,ప్రతి ఒక్కరికి కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఈ వైయస్సార్ ప్రభుత్వం



ఎత్తివేయడం చాలా దుర్మార్గనీయమైనదని వైసీపీ ప్రభుత్వంపై వారు ఫైర్ అయ్యారు. అలాగే ప్రభుత్వ సొమ్ము ఏమైనా ఇస్తున్నారా ఇప్పుడు పేదోడి కడుపు నింపే పనిలో భాగంగా మాత్రమే ఈరోజు సత్యమ్మ దేవాలయం దగ్గర అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదట పేదవాడి కడుపు నింపే అన్న కాంటీన్ ప్రారంభించి, ఈ వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారాల చేన్నప్పా నాయుడు, రాజేష్,అశోక్,చంద్ర,అరవింద్,ఈశ్వర,బీసీ గంగాద్రి,వెంకట్రాముడు,యువ నాయకులు నాగరాజు,మహేష్, అంజి నాయుడు, రమణ, సంతోష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చైతన్యరథం

# మన ఊరు బాధ్యత మనదే!

- దోపిడీ, అరాచకంలో ఎమ్మెల్యే పీహెచ్‌డీ
- ఐదేళ్లుగా గ్రామాలను సమస్యల మయం చేశారు
- మన ఊరు మనమే బాగు చేసుకుందామని 'పల్లెబాట'లో వర్ల కుమార్ రాజా పిలుపు



**పామర్రు (చైతన్యరథం):** మన ఊరు బాగుపడాలంటే మనమే కంకణం కట్టుకోవాలి. మన గ్రామాల కోసం మనమంతా చేయి చేయి కలపాలి. అప్పుడే ప్రగతి పథంలో నడవడం సాధ్యమవుతుందని తెలుగుదేశం పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మొవ్వ మండలం క్రోసూరులో 34వ రోజు 'పల్లెబాట' కార్యక్రమం నిర్వహించారు. ఎంతో మంది నాయకులు వచ్చారు. కానీ ఎప్పుడూ లేని విధంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, రాష్ట్రంలో జగన్ రెడ్డి దోపిడీకి తెరలేపారు. బాపులపాడు నుండి ట్రంకు పెట్టెతో వచ్చిన అనిల్.. ఐదేళ్లలో ఇంత ఆస్తులు ఎలా సంపాదించాడో సమాధానం చెప్పాలి. నియోజకవర్గంలో ఇసుక మొత్తం కనుసన్నల్లో పెట్టుకుని దోచుకుంటున్నాడు. ఇసుక లారీలతో గ్రామాల్లోని రోడ్లు, కాలువలు ధ్వంసం చేశాడు. పంట కాలువల్లో పూడిక కూడా తొలగించలేని ఎమ్మెల్యే కైలే అనిల్ మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఊర చెరువులో మట్టిని అమ్ముకున్నాడు. ఊళ్లలో ఖాళీగా ఉండే ప్రభుత్వ భూములు కబ్జా చేశాడు. పంచాయతీల ఖాతాల్లో నిధులు లేకుండా చేసి, గ్రామాల అభివృద్ధికి జగన్ రెడ్డి గొడ్డలివేటు వేశాడు. ఇలాంటి అరాచక శక్తుల్ని రాష్ట్రం నుండి నియోజకవర్గం నుండి తరిమికొట్టినపుడే అభివృద్ధిని చూడగలం. అదే సమయంలో మన గ్రామాలను బాగు చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు మనపై కూడా ఉంది. ఇక్కడే పుట్టాం. ఇక్కడే పెరిగాం. ప్రతి పల్లెతోనూ మనకు అనుబంధం ఉంది. తల్లిలా సాకిన మన గ్రామాలను మనం బాగు చేసుకోవడానికి నడుం బిగించాలి. ఎవరో వచ్చి ఏదో చేస్తారని నమ్ముకున్నందున.. మన గ్రామాలు ఎలా తయారయ్యాయో చూశాం. ఇప్పటికైనా ఎక్కడి నుండో వలస వచ్చిన కైలే అనిల్ లాంటి వారిని నమ్ముకోవడం మానేద్దాం. స్థానికులకు పగ్గాలిచ్చి మన గ్రామాలను మనం అభివృద్ధి బాటలో నడిపించుకుందామని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, మండల కార్యదర్శి వీరంకి తులసీదాసు,తాత నారాయణరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవినేని రమేష్,మాజీ ఎంపీపీ కులారపు మంగమ్మ,తుమ్మల రాజా,చౌటుపల్లి వాసు, తాతయ్య,పామర్తి వెంకటేశ్వరరావు,మురాల శ్రీనివాసరావు, కాజగాని భూషయ్య,వీరంకి మనోజ్,వీరంకి సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

# టీడీపీ, జనసేన కూటమికి సౌదీ అరేబియా ఎన్ఆర్ఐల మద్దతు

**జుబైల్:** టీడీపీ, జనసేన కూటమి సౌదీ అరేబియాలోని జుబైల్‌లో తమ ప్రయత్నాలను సమన్వయం చేసుకోవడానికి, రాబోయే ఎన్నికలకు వ్యూహరచన చేసేందుకు శుక్రవారం కీలక సమావేశం నిర్వహించి వారి మద్దతును తెలిపారు. టీడీపీ తరుపున గల్ఫ్ అధ్యక్షులు రావి రాధాకృష్ణ, సౌదీ అధ్యక్షులు ఖాలిద్ షైపుల్లా, భరద్వాజ్, కోగంటి శ్రీనివాస్, చంద్ర శేఖర్ , నాగేశ్వరరావు , జనసేన సౌదీ అరేబియా కన్వీనర్లు గుండాబత్తుల సూర్య భాస్కరరావు, కసిరెడ్డి నగేష్ , చింతల మూర్తి ల హాజరయ్యారు. ఈ సమావేశానికి బహ్రెయిన్ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ మెంబెర్ హరిబాబు తక్కెళ్ళపాటి, వాసుదేవ రావు, టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, సీనియర్ సభ్యులు, ప్రతినిధులు హాజరయ్యారు. జూమ్ కాల్‌లో, టీడీపీ నాయకుడు మాజీ మంత్రి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జనసేన నాయకుడు కందుల దుర్గేష్, జనసేన వైజాగ్ నార్త్ నియోజకవర్గ ఇంచార్జి పసుపులేటి ఉషా కిరణ్, బండిరెడ్డి రామకృష్ణ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ పార్టీని బలోపేతం చేయడానికి రెండు పార్టీల కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఎన్నికల ప్రచారం, ఓటర్లను చేరవేసేటప్పుడు వారి మద్దతుకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో, సౌదీ అరేబియా ఎన్ఆర్ఐ టీడీపీ, జనసేన పార్టీల నాయకులు ప్రచార వ్యూహాలు, వనరుల కేటాయింపు,ఓటర్లను చేరుకోవడంతోపాటు, అనేక అంశాలపై చర్చించారు. ఓటర్లును ప్రభావితము చేయడానికి గ్రామ స్థాయి, మండల స్థాయి నాయకుల్ని ఫోన్ కాల్స్ ద్వారా సంప్రదించి, వారిని మన కూటమికి మద్దతుగా ప్రచారము చేసేటట్టు చేయాలనీ సమావేశంలో నిర్ణయించారు.





# చదువుకునే ఆడపిల్లలకు వరం 'కలలకు రెక్కలు': యార్లగడ్డ సుచిత్ర



**గన్నవరం (చైతన్యరథం):** మీ కలలకు రెక్కలు" చదువుకునే ఆడపిల్లలకు తెలుగుదేశం పార్టీ ప్రత్యేక పథకం అంతర్జాతీయ మహిళాదినోత్సవం నాడు ప్రకటించారని యార్లగడ్డ సుచిత్ర అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని చదువుకునే ఆడబిడ్డలకు "మీ కలలకు రెక్కలు" అనే పథకం ద్వారా ఆర్థిక భరోసా (విద్యాభ్యాసం) అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున చంద్రబాబు ప్రకటించడం, నారా భువనేశ్వరమ్మ బ్రోచర్ని నిజం గెలవాలి కార్యక్రమం అనంతపురం, పత్తికొండలో విడుదల చేశారని, తద్వారా రాష్ట్రంలోని చదువుకునే పిల్లలకు ప్రభుత్వ గ్యారెంటీతో బ్యాంకు రుణాలు ఇప్పించి, వడ్డీ కూడా పూర్తిగా ప్రభుత్వమే చెల్లించేటట్లుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అనాదిగా ఆడపిల్లల చదువు ఖర్చు అని చెప్పి, మగ పిల్లల చదువు పెట్టుబడి అని తల్లిదండ్రుల అభిప్రాయం ఉండేదని, అందువలన ఆడపిల్లల చదువును ఆర్థిక ఇబ్బందులు కారణంగా మధ్యలోనే ఆపించి వారి కలలను కలలుగా మిగిలిపోయాయని, ఇప్పుడు ఈ పథకం ఆ కలలకు రెక్కలు వచ్చి, ఆడపిల్లలు కోరుకునే చదువులు ఎటువంటి ఇబ్బంది లేకుండా చదువుకుని, ఉద్యోగాలు చేస్తూ వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టు రేపు రాబోయే తెలుగుదేశం- జనసేన ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది అన్నారు. ఇది కూడా ఒక రకమైన ఆడపడుచులు కు ఆర్థిక భరోసా ఇవ్వటమే అన్నారు. నా అక్క చెల్లెమ్మలంటూ జగన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాలుగా చదువుకునే ఆడబిడ్డలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అమ్మఒడి పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటాలు ఆడాడు అని, సర్టిఫికెట్లు కాలేజీ యాజమాన్యం దగ్గర ఉండిపోయి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

"మీ కలలకు రెక్కలు" పథకం ద్వారా దేశంలో ఎక్కడైనా సరే విద్యార్థినిలు వారికి నచ్చిన చదువును చదువుకునే వెసులుబాటు రాబోయే తెలుగుదేశం- జనసేన ప్రభుత్వం కల్పించింది అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో చదువుకునే బిడ్డల భవిష్యత్తు భాగోవాలన్న, వాళ్లకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న, సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించి, తెలుగుదేశం- జనసేన పార్టీలకు మద్దతు పలకాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

# వీరంపల్లిలో సోమిరెడ్డికి బ్రహ్మరథం

**సర్వేపల్లి (చైతన్యరథం):** మనుబోల మండలం వీరంపల్లిలో బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని నియోజకవర్గ ఇంచార్జి సోమిరెడ్డి అన్నారు. అంతేకాక ఇంటింటా సోమిరెడ్డికి ఆత్మీయ పలకరింపులతో, ప్రజల బాగోగులు తెలుసుకోవడంతో పాటు టీడీపీ- జనసేన ఎన్నికల హామీలను వివరిస్తూ సోమిరెడ్డి ముందుకు సాగారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. ప్రజాభిమానంతో వచ్చే ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలు తథ్యం..మూడో సారి అసెంబ్లీలో సోమిరెడ్డి ఎమ్మెల్యేగా అడుగుపెట్టడం ఖాయమన్నారు.



# ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరికలు



**కందుకూరు (చైతన్యరథం):** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఫుల్ జోష్ లో దూసుకుపోతోంది. అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఆ పార్టీని వదిలి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గుడ్లూరు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన పంచాయతీ వైస్ సర్పంచ్ టెంకం కొండయ్య, చేతల వెంకటేశ్వర్లు, దాసరి మురళి, ఇంకా పలువురు టీడీపీలో చేరారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాయుడుపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు టెంకం మల్లికార్జున, బొర్రా మల్లికార్జున, బొక్క కొండలరావు, రాజశేఖర్ ఆధ్వర్యంలో వీరంతా టిడిపిలో చేరారు.

కొత్తగా పార్టీలో చేరిన వారికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఎలాంటి చిన్న ఇబ్బంది వచ్చినా తనను నేరుగా కలవచ్చని నాగేశ్వరరావు వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చిత్తారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో ఘరానా మోసం



**విజయవాడ (చైతన్యరథం):** వేలాదిగా ఉన్న గిరిజనుల గిరిజన యువతి యువకులకు రావలసిన ఉద్యోగాలు జనరల్ కేటగిరీకి మార్చడం దారుణమని మేడా రామకృష్ణ అన్నారు. షెడ్యూల్ ఏరియాలో వున్న 517 ఉద్యోగాలు జనరల్ కేటగిరీకి కలపటంతో గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు తీవ్ర అన్యాయమన్నారు. నా గిరిజనులు అని లక్షలాది గిరిజన యువతకు రావలసిన ఉద్యోగాలు దారి మళ్ళించడం తప్పన్నారు. గిరిజన యువతి యువకులకు చెందవలసిన ఉపాధ్యాయ పోస్టులను రిజర్వేషన్ కేటగిరీలో నుండి తొలగించడం క్షమించరాని నేరమన్నారు. గురుకుల పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ పోస్టులను బైలాస్‌కి వ్యతిరేకంగా డీఎస్సీలో కలపటం చట్టవిరుద్ధం.ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగాల్లో సంవత్సరాలుగా పనిచేస్తున్న గిరిజన యువత ఉపాధి కోల్పోవాల్సి వస్తుంది.గురుకులల్లో ఉన్నటువంటి పోస్టను జనరల్ డీఎస్సీలో కలపడం దారుణం. కనీసం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో గిరిజన యువత సమాధానం చెప్తారని మేడా రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.

# వందో టెస్టులో తిప్పేసిన అశ్విన్..

**ఇన్నింగ్స్ తేడాతో ఇంగ్లండ్ చిత్తు | 4-1 తేడాతో సిరీస్ కైవసం**




ధర్మశాల: చివరిదైన ఐదో టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై టీమిండియా ఘనవిజయం సాధించింది. రెండున్నర రోజుల్లోనే ముగిసిన ధర్మశాల టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో జయకేతనం ఎగురవేసింది. గత మ్యాచ్‌ల మాదిరిగానే చివరి టెస్టులోనూ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో దుమ్మురేపిన టీమిండియా అదిరిపోయే విజయాన్ని నమోదు చేసింది. 259 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్.. భారత స్పిన్నర్ల ధాటికి 48.1 ఓవర్లు మాత్రమే బ్యాటింగ్ చేసి 195 పరుగులకే కుప్పకూలింది. జోరూట్ ఒక్కడే 84 పరుగులతో ఒంటరిపోరాటం చేశాడు. మిగతా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. వందో టెస్టుమ్యాచ్ ఆడిన రవిచంద్రన్ అశ్విన్ కీలకమైన 5 వికెట్లతో ఇంగ్లండ్ నడ్డి విరిచాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ 4 వికెట్లు తీసిన అశ్విన్ మొత్తం 9 వికెట్లతో తన వందో టెస్టును చిరస్మరణీయంగా మార్చుకున్నాడు. ఈ విజయంతో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను రోహిత్ సేన 4-1తో కైవసం చేసుకుంది. హైదరాబాద్ వేదికగా జరిగిన మొదటి టెస్ట్‌లో ఓడిన భారత జట్టు ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుంది. మిగతా 4 టెస్టులను వరుసగా గెలిచింది. విశాఖ, రాజ్‌కోట్, రాంచీ, ధర్మశాల వేదికగా జరిగిన టెస్టుల్లో ఘనవిజయాలు నమోదుచేసింది. భారత్ విజయాల్లో యువ క్రికెటర్లు కీలకపాత్ర పోషించారు.

259 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్‌ను సెకండ్ ఓవర్‌లోనే టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ దెబ్బ తీశాడు. ఓపెనర్ బెన్ డకెట్‌ను 2 పరుగులకే ఔట్ చేశాడు. ఆ కాసేపటికే మరో ఓపెనర్ జాక్‌క్రాలేను డకౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత ఓలీపోప్(19)ను కూడా త్వరగా పెవిలియన్ చేర్చాడు. దీంతో 36 పరుగులకే ఇంగ్లండ్ టాప్ 3 వికెట్లు కోల్పోయింది. ఇలాంటి సమయంలో ఇంగ్లండ్‌ను జోరూట్, జానీ బెయిర్‌స్టో ఆదుకునే ప్రయత్నం చేశారు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 56 పరుగుల హాఫ్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే ఈ భాగస్వామ్యాన్ని 18వ ఓవర్‌లో కుల్దీప్ యాదవ్ విడదీశాడు. ధాటిగా ఆడి 3 ఫోర్లు, 3 సిక్సులతో 31 బంతుల్లోనే 39 పరుగులు చేసిన బెయిర్‌స్టోన్‌ను కుల్దీప్ పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటికే ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్(2)ను అశ్విన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో లంచ్ విరామ సమయానికి 103 పరుగులకే ఇంగ్లండ్ సగం వికెట్లు కోల్పోయింది.

లంచ్ అనంతరం రెండో సెషన్ మొదలైన కాసేటికే మరోసారి చెలరేగిన అశ్విన్ వికెట్ కీపర్ బెన్ ఫోక్స్(8)ను పెవిలియన్ చేర్చాడు. కాసేపటి తర్వాత ఒకే ఓవర్‌లో టామ్ హార్ట్‌లీ(20), మార్క్ వుడ్(0)ను బుమ్రా ఔట్ చేశాడు. దీంతో 141 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ దారుణ పరాభవం అంచున నిలిచింది. అయితే ఒక వైపు వికెట్లు పడుతున్నప్పటికీ మరోవైపు జోరూట్ మాత్రం ఒంటరి పోరాటం చేశాడు. ఈ క్రమంలోనే తన టెస్టు కెరీర్‌లో 61వ హాఫ్ సెంచరీని కూడా పూర్తి చేసుకున్నాడు. షోయబ్ బషీర్ సహకారంతో ఇంగ్లండ్ వికెట్ల పతనాన్ని కాసేపు అడ్డుకున్నాడు. అయితే 46వ ఓవర్‌లో షోయబ్ బషీర్(13)ను జడేజా క్లీన్ బౌల్డ్ చేయడంతో 48 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటి తర్వాత 84 పరుగులు చేసిన రూట్ కూడా కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో భారీ షాట్ కు ప్రయత్నించి ఔట్ అయ్యాడు. దీంతో 195 పరుగుల వద్ద ఇంగ్లండ్ ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో అశ్విన్ 5, బుమ్రా, కుల్దీప్ యాదవ్ రెండేసి వికెట్లు.. జడేజా ఒక వికెట్ తీశారు.

అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత స్పిన్నర్ల ధాటికి ఇంగ్లండ్ 218 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ జట్టులో జాక్ క్రాలే (79) మినహా మిగతా వారంతా విఫలమయ్యారు. భారత బౌలర్లలో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 5 వికెట్లతో చెలరేగాడు. అశ్విన్ 4 వికెట్లతో సత్తా చాటగా.. జడేజా ఒక వికెట్ తీశాడు. అనంతరం టీమిండియా బ్యాటర్లు కూడా చెలరేగారు. కెప్టెన్ రోహిత్ శర్మ(103), వన్‌డౌన్ బ్యాటర్ శుభ్‌మాన్ గిల్(110) సెంచరీలతో దుమ్మురేపారు. యశస్వీ జైస్వాల్(57), దేవదత్ పడిక్కల్ (65), సర్ఫరాజ్ ఖాన్(56) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో మొదటి ఇన్నింగ్స్‌లో టీమిండియా 477 పరుగుల భారీ స్కోర్ సాధించింది. భారత జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 259 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ 5 వికెట్లతో చెలరేగాడు. టామ్ హార్ట్‌లీ, జేమ్స్ అండర్సన్ రెండేసి వికెట్లు తీయగా.. స్టోక్స్ ఒక వికెట్ తీశాడు.

**వందో టెస్టులో అశ్విన్ డకౌట్**

ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో టీమిండియా ఆడుతున్న టెస్ట్ టీమిండియా స్టార్ స్పిన్నర్ అశ్విన్‌కు వందో మ్యాచ్. ఈ మ్యాచ్‌లో అశ్విన్ ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. తన కెరీర్లోనే ప్రతిష్ఠాత్మకమైన టెస్ట్ మ్యాచ్‌లో అశ్విన్ డకౌటై వెనుదిరిగాడు. తద్వారా 100వ టెస్ట్‌లో డకౌట్ అయిన రెండో భారత ఆటగాడిగా అశ్విన్ నిలిచాడు.

ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ వెన్ను విరిచిన అశ్విన్.. బ్యాటింగ్‌లో మాత్రం నిరాశపరిచాడు. ఒక్క పరుగూ చేయకుండానే వెనుదిరిగాడు. దీంతో దిలీప్ వెంగ్‌సర్కార్ (1988) తర్వాత వందో టెస్ట్ మ్యాచ్‌లో డకౌట్ అయిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో అలా అవుటైన తొమ్మిదో ఆటగాడిగా అప్రతిష్ఠను మూటగట్టుకున్నాడు.

## 147 ఏళ్ల క్రికెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డ్




ధర్మశాల:ఇంగ్లండ్ పేస్ బౌలర్ జేమ్స్ అండర్సన్ క్రికెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డ్‌సృష్టించాడు. 700టెస్టు వికెట్లు తీసిన తొలిఫాస్ట్ బౌలర్‌గా నిలిచాడు. ధర్మశాలలో భారత్‌తో జరుగుతున్న 5వ టెస్టు 3వ రోజు శుక్రవారం కుల్దీప్ యాదవ్‌ను ఔట్ చేయడంద్వారా 41 ఏళ్ల అండర్సన్ ఈఘనత సాధించాడు. మొత్తంగా చూసుకుంటే ప్రపంచవ్యాప్తంగా 700, అంతకంటే ఎక్కువ టెస్టు వికెట్లు సాధించిన మూడో బౌలర్‌గా అండర్సన్ నిలిచాడు. అండర్సన్(700) కంటే ముందు ముత్తయ్య మురళీధరన్(800), షేన్ వార్న్ (708) ఎక్కువ టెస్టువికెట్లు తీశారు. వారిద్దరూ స్పిన్ బౌలర్లే కావటం గమనార్హం. కాగా, 1877 నుంచి ప్రారంభమైన 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో అండర్సన్ 700వికెట్లు తీసిన తొలి పేసర్‌గా నిలిచాడు. టీమిండియా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో అండర్సన్ 16ఓవర్లలో 2వికెట్లు తీసి 60 పరుగులు ఇచ్చాడు. శుభ్‌మన్ గిల్, కుల్దీప్ యాదవ్‌ల వికెట్లు అండర్సన్ తీశాడు.

2002లో ఇంగ్లండ్ తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేసిన అండర్సన్ ఇప్పుడు 187 టెస్టుల్లో 700 వికెట్లు పడగొట్టాడు. 26.52 సగటు, 56.9 స్ట్రైక్ రేట్ ఉంది. అండర్సన్ 32సార్లు 5 వికెట్లు పడగొట్టాడు. మూడుసార్లు 10 వికెట్లు పడగొట్టిన చరిత్ర ఉంది. ఒక ఇన్నింగ్స్‌లో అండర్సన్ అత్యుత్తమ బౌలింగ్ 7/42. అంతేకాదు.. ఇంగ్లండ్ తరఫున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గానూ అండర్సన్ నిలిచాడు.మొత్తం మీద అంతర్జాతీయ క్రికెట్‌లో అండర్సన్.. శ్రీలంక స్పిన్ లెజెండ్ ముత్తయ్య మురళీధరన్(133 మ్యాచ్‌లలో 800 వికెట్లు), దివంగత ఆస్ట్రేలియా స్పిన్ గ్రేట్ షేన్ వార్న్ (145 మ్యాచ్‌లలో 708 వికెట్లు) తరువాత నిలిచాడు.

## టెస్ట్ ఆటగాళ్లకు ఇన్సెంటివ్ స్కీమ్

*- సీజన్‌లో కనీసం 50 శాతం మ్యాచ్‌ల్లో ఆడితేనే అర్హత*

*- మ్యాచ్‌కు రూ. 15 నుంచి 45 లక్షలు వచ్చే అవకాశం*



ఢిల్లీ: టెస్టు క్రికెట్‌ను మరింత విస్తరించేందుకు బీసీసీఐ చర్యలు చేపట్టింది. టీ20 లీగ్‌ల వైపు మొగ్గు చూపే క్రికెటర్లను అడ్డుకొనేందుకు తాజాగా'టెస్టు క్రికెట్ ఇన్సెంటివ్ స్కీమ్'ను బీసీసీఐ ప్రవేశపెట్టింది. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి జై షా ఓ ప్రకటన చేశారు. దీనికోసం రూ.40 కోట్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.ఇప్పుడు కాంట్రాక్ట్ ప్లేయర్లు అందుకొన్న ఫీజుతోపాటు అదనంగా ప్రతీ టెస్టు మ్యాచ్‌కు ప్రోత్సాహకంగా పెద్దమొత్తంలో నగదు చెల్లించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి సీనియర్ పురుషుల క్రికెట్ జట్టుకే ఇలాంటి స్కీమ్‌ను అమల్లోకి తెచ్చారు. టెస్టు క్రికెట్ ఇన్సెంటివ్ స్కీమ్‌ను ప్రకటిస్తున్నందుకు ఆనందంగా ఉంది. టెస్టు క్రికెట్ ఆడేవారికి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ముందడుగు వేశాం. 2022-28 సీజన్ నుంచే ఈ స్కీమ్ అమల్లోకి వచ్చినట్లుగా లెక్క టెస్టు మ్యాచ్ ఆడే ఆటగాళ్లకు అదనంగా భత్యాలను చెల్లిస్తాం. అది కనీసం రూ.15 లక్షలు ఉంటుంది" అని జై షా తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఇన్సెంటివ్ మొత్తాన్ని పొందే ఆటగాడు ఒక సీజన్‌లో కనీసం 50శాతం కంటే మ్యాచుల్లో ఆడాల్సి ఉంటుంది. రిజర్వ్ బెంచ్‌కు పరిమితమైనప్పటికీ... టీమ్‌కు ఎంపికైనా సరిపోతుంది. అంతకంటే తక్కువ ఆడితే మాత్రం ఎలాంటి అదనపు భత్యం దక్కదు.

ఉదాహరణకు...ఒక సీజన్‌లో 9టెస్టులు ఆదారనుకుందాం... ఎవరైనా ఆటగాడు 4అంతకంటే తక్కువ మ్యాచ్‌ల్లో పాల్గొంటే ఎలాంటి ఇన్సెంటివ్‌రాదు. అదే 50శాతం కంటే ఎక్కువఅంటే 5-8 టెస్టుల్లో ఆడితే ప్రతీమ్యాచ్‌కు కనీసం రూ.15 లక్షలు దక్కుతాయి. తుది జట్టులో ఉంటే రూ.30లక్షలు ఇస్తారు. ఒకవేళ 7 కంటే ఎక్కువ(75 శాతం) టెస్టుల్లో ఆడి తుది జట్టులో ఉంటే ప్రతీ మ్యాచ్‌కు రూ.45 లక్షలు దక్కుతాయి.రిజర్వ్‌బెంచ్‌కు పరిమితమైనా సరే రూ.22.5 లక్షలు వస్తాయి.

మేనమామల ఆశీస్సులతో..

## తల్లి పేరున నిర్మాణ సంస్థ

*- లోగో విడుదల చేసిన సాయిధరమ్ తేజ్*

*- పేరు మార్చుకున్న యువహీరో*



మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మరోసారి పేరు మార్చుకున్నాడు. తన తల్లి పేరును కలిపి సాయిదుర్గ తేజ్‌గా కొత్త పేరును ప్రకటించారు. అలాగే తన తల్లి విజయ దుర్గ పేరుతో నూతనంగా ప్రారంభించిన ప్రొడక్షన్ హౌస్‌కు లోగోను విడుదల చేశారు. ఈ మేరకు మేనమామలు చిరంజీవి, నాగబాబు, పవన్ కల్యాణ్ ఆశీస్సులు తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు తేజ్. 'నా మాతృమూర్తి విజయదుర్గకి చిన్న బహుమతిగా ఆమె పేరుతో కొత్త ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాను. మా మావయ్యలు చిరంజీవి, నాగబాబు, అలాగే నా గురువు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో దీన్ని ప్రారంభించాను. నా కెరీర్ తొలినాళ్లలో నాకు సహకరించిన నిర్మాత దిల్‌రాజు, నా మిత్రులు నవీన్ విజయ్‌కృష్ణ, హర్షిత్ శ్రీ. 'సత్య' సినిమా టీమ్‌తో కలిసి ఈ సంస్థను ప్రారంభించడం సంతోషంగా ఉంది" అని ఇన్స్టా గ్రామ్‌లో పోస్ట్ చేశారు.

## అందుకే లాల్ సలాం మెప్పించలేకపోయింది

**- ఐశ్వర్య**

సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'లాల్ సలాం' భారీ అంచనాల మధ్య విడుదలై అంతగా మెప్పించలేకపోయింది. విష్ణు విశాల్, విక్రాంత్ సంతోష్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో రజనీకాంత్ అతిథి పాత్రలో కనిపించారు. తాజాగా దీని ఫలితంపై దర్శకురాలు ఐశ్వర్య స్పందించారు.

మేము మొదట రాసుకున్న స్క్రిప్ట్ ప్రకారం రజనీకాంత్ పాత్ర సినిమాలో 10నిమిషాలు మాత్రమే ఉంటుంది. అదీ రెండోభాగంలో కనిపిస్తారంతే. కానీ,ఆయన కోసం సినిమాకు వచ్చే వారు నిరాశకు గురికాకూడదని ఆ పాత్రలో మార్పులు చేసి మొదటి నుంచి ఉండేలా స్క్రిప్ట్ ఎడిట్ చేశాం. విడుదలకు రెండు రోజుల ముందు మార్చాం. రజనీ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని క్యారెక్టర్‌ని నిడివి పెంచాం. దీంతో కమర్షియల్ ఎలిమెంట్స్ ఎక్కువగా జోడించాల్సి వచ్చింది. కంటెంట్ బలంగా ఉన్నప్పటికీ చివరి నిమిషంలో మార్పులు చేయడంతో సినిమా అనుకున్న స్థాయిలో అలరించలేకపోయిందని అనుకుంటున్నా. మొదటి భాగంలో కొంత గందరగోళానికి గురయ్యామని అభిమానులు నాతో చెప్పారు. సినిమా నిడివి మరో 20 నిమిషాలు ఉందుంటే బాగుండేదని తర్వాత అర్థమైంది. దీని ఫలితం నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకున్నా' అని చెప్పారు.

ప్రస్తుతం రజనీకాంత్ రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. టి.జి. జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వెట్టయాన్' చేస్తున్నారు. తెలుగులో 'వేటగాడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం షూటింగ్ కడపలో జరుగుతోంది. అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలక పాత్ర లు పోషిస్తున్నారు. మార్చి చివరికి ఈ మూవీ చిత్రీకరణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తర్వాత లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించనున్న చిత్రంలో నటిస్తారు.

## విడాకుల వదంతులకు తెరదించిన నయన్ దంపతులు

విడాకుల వార్తలకు నయనతార దంపతులు తెరదించారు. విఘ్నేశ్ శివన్,నయనతార విడిపోతున్నట్లు కొంత కాలంగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తాజాగా నయనతార భర్తను ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేయడం... మళ్లీ కొంతసేపటికి ఫాలో చేయడం. 'నేను సర్వం కోల్పోయాను' అని పోస్ట్ పెట్టడం. మళ్లీ దాన్ని డిలీట్ చేయడం... ఇవన్నీ ఆ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చాయి. అయితే వీరు ఆ వదంతులకు చెక్ పెట్టారు. కవల పిల్లలతో కలిసి వెకేషన్‌కు ఫారిన్ టూర్ వెళ్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేశారు. అలాగే, నయనతార ఫొటోలను షేర్ చేసిన విఘ్నేశ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. దీనికి ఆమె సమాధానం ఇస్తూ... 'నన్ను ఇంత గొప్ప మహిళగా మార్చినందుకు ధన్యవాదాలు' అంటూ లవ్ ఎమోజీలు పెట్టారు. ఫారిన్‌లో ఎంజాయ్ చేస్తోన్న వీడియోలను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ప్రస్తుతం అవి ఎక్స్‌లో వైరల్ అవుతున్నాయి. దీంతో విడాకుల వదంతులకు ఫుల్‌స్టాప్ పడినట్లైంది. నయనతార ప్రస్తుతం 'టెస్ట్' సినిమాలో నటిస్తున్నారు. ఆర్.మాధవన్, సిద్ధార్థ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్.శశికాంత్ తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న చిత్రంలో కుముద అనే పాత్రలో కనిపించనున్నారు.



# సేలా టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

- ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్




**గువహటి:** ఇండియా-చైనా సరిహద్దులోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్‌ను శనివారం ప్రధాని మోదీ ప్రారంభించారు. అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో నిర్వహించిన "వికసిత్ భారత్- వికసిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఇది గుర్తింపు పొందింది. సేలా టన్నెల్‌ను సముద్ర మట్టానికి 18వేల అడుగుల ఎత్తులో పర్వతాల మధ్య నిర్మించారు. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా-చారిదౌర్-తవాంగ్ రహదారిలో అనుసంధానం కోల్పోకుండా ఉండే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. సరిహద్దు రహదారుల సంస్థ ... ఈ రెండు వరుసల టన్నెల్‌ను నిర్మించింది. ప్రాజెక్టులో రెండు సొరంగాలు ఉన్నాయి. టన్నెల్-1 సింగిల్ ట్యూబ్‌తో 1008 మీటర్ల పొడవుండగా... టన్నెల్-2 రెండు సొరంగమార్గాలతో 1,595 మీటర్ల పొడవు కలిగి ఉంది. రెండింటిని కలిపే రోడ్డు పొడవు 1200 మీటర్లు. టన్నెల్-2 సొరంగమార్గాల్లో ఒకటి సాధారణ ట్రాఫిక్‌కు, మరొకటి ఎమర్జెన్సీ సర్వీసులకు కేటాయించారు. పర్వతాల మధ్య సేలా పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణం చేపట్టారు. ఈ టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదు. భారత్-చైనా సరిహద్దులో ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా ఆయుధాలు, బలగాలను వేగంగా తరలించేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. సరిహద్దు ప్రాంత ప్రజలకు సామాజిక-ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చనుంది. దీంతో తవాంగ్-దిరాంగ్ ప్రాంతాల మధ్య 18 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. 90 నిమిషాల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ టన్నెల్ మెరుగైన భద్రతా సామర్థ్యాన్ని కలిగి ఉంది. వెంటిలేషన్ వ్యవస్థలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు వంటి అధునాతన సదుపాయాలను సొరంగాల్లో ఏర్పాటు చేశారు. 19 ఫిబ్రవరి 9న ప్రధాని నరేంద్రమోదీ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. దీనికోసం ప్రభుత్వం రూ.825 కోట్లు వెచ్చించింది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ చైనా సరిహద్దుల్లో ఉంటుంది. ఈ సొరంగమార్గంతో అత్యవసర పరిస్థితుల్లో భారత దళాలు త్వరితంగా సరిహద్దులకు చేరుకునే అవకాశం కలిగింది. ఆ చైనా సరిహద్దులు ఎత్తుగా ఉండటంతో డ్రాగన్ బలగాలు సులభంగా భారత దళాల కదలికలను కనిపెట్టగలవు. అయితే సొరంగమార్గం అందుబాటులోకి రావడంతో వారికి ఆ అవకాశం మూసుకుపోయింది.

## రూ. 2వేల కోట్ల డ్రగ్స్ స్కామ్‌లో
# తమిళ సినీ నిర్మాత అరెస్ట్



**చెన్నై:** అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.2వేల కోట్ల విలువైన డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్‌ను అరెస్ట్ చేసినట్లు ఎన్‌సీబీ అధికారులు శనివారం వెల్లడించారు. దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టైన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ అధికారులు గత నెలలో సంయుక్త ఆపరేషన్ చేపట్టి అంతర్జాతీయ డ్రగ్ నెట్‌వర్క్‌ను ఛేధించారు. ఈ కేసులో ఇప్పటికే అధికారులు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 50 కిలోల సూడోఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో జాఫర్ సాదిక్ కీలక సూత్రధారిగా గుర్తించిన పోలీసులు అతడి కోసం తీవ్రంగా గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు అతడిని అదుపులోకి తీసుకు న్నట్లు ఎన్‌సీబీ అధికారులు ఇవాళ వెల్లడించారు. కాగా, ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజి లాండ్, ఆస్ట్రేలియా, మలేషియాలకు విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. హెల్త్ మిక్స్ పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత 3 ఏళ్లలో మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,500 కిలోల సూడోఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దాని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు. అంతేకాదు మొత్తం నెట్‌వర్క్‌ను ఛేధించడానికి ఆయా దేశాల్లో ఉన్న నిందితులను కూడా అరెస్టు చేయడానికి న్యూజిలాండ్, ఆస్ట్రేలియా అధికారులను సంప్రదించినట్లు పోలీసులు వెల్లడించారు.

**జాఫర్‌ను పార్టీ నుంచి తొలగించిన డీఎంకే**

సాదిక్ తమిళనాడులోని అధికార డీఎంకేకి చెందిన వ్యక్తి. భారీ డ్రగ్ రాకెట్‌లో ఆయన కీలక పాత్ర ఉన్నట్లు అధికారులు గుర్తించడంతో.. డీఎంకే సాదిక్‌పై ఇటీవలే చర్యలు తీసుకుంది. క్రమశిక్షణను ఉల్లంఘించి పార్టీకి చెడ్డపేరు తెచ్చినందుకు గానూ ఆయన్ని విధుల నుంచి తొలగించింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎన్‌ఆర్‌ఐ విభాగం నుంచి తొలగిస్తున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ ప్రకటించారు.

# కాంగ్రెస్‌కు మరో షాక్

- బీజేపీలో చేరిన సీనియర్ నేత సురేశ్ పచౌరీ



**భోపాల్:** కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. మధ్యప్రదేశ్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి సురేశ్ పచౌరీ భాజపాలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ మాజీ ఎంపీ గజేంద్ర సింగ్ రాజ్‌ఖేడి కూడా భాజపాలో చేరారు. చేరిక అనంతరం సురేశ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "దేశానికి నా వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టా. కుల, వర్ణ భేదాలు లేని సమాజాన్ని ఏర్పాటుచేయడమే లక్ష్యం. కానీ, గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా లేవు. బాల రాముడి ప్రాణప్రతిష్ట వేడుకను తిరస్కరించడానికి పార్టీ ఉపయోగించిన భాష ఎంతో నిరాశపరిచింది. అసలు కేంద్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరించాల్సిన అవసరం ఏంటి? కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి" అని విమర్శించారు. గాంధీల కుటుంబానికి సురేశ్ పచౌరీ సన్నిహితుడు. కాంగ్రెస్ హయాంలో ఆయన కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రిగా వ్యవహరించారు. నాలుగుసార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. సురేశ్ పచౌరీ భాజపాలో చేరడంపై శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తంచేశారు. "కాంగ్రెస్ నాయకత్వంతో ఆ పార్టీ నేతలు విసిగిపోయారు. హస్తం పార్టీ అంతరించే దశకు చేరుకుంది. దాన్ని పూర్తిగా నాశనం చేసిన తర్వాతే రాహుల్ గాంధీ ఊపిరి పీల్చుకునేలా ఉన్నారు" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు సంజయ్ శుక్లా, విశాల్ పటేల్, అర్జున్ పాలియా, రాష్ట్ర ఎన్‌ఎస్‌యూఐ మాజీ అధ్యక్షుడు అతుల్ శర్మ, భోపాల్ కాంగ్రెస్ శాఖ మాజీ అధ్యక్షుడు కైలాష్ శర్మ మరికొందరు భాజపాలో చేరనున్నట్లు తెలుస్తోంది.

# మధ్యప్రదేశ్ సచివాలయంలో మంటలు



**భోపాల్ :** మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని రాష్ట్ర సచివాలయం వల్లభ్ భవన్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ బహుళ అంతస్తుల భవనంలోని మూడో అంతస్తులో శనివారం ఉదయం మంటలు చెలరేగాయి. భవనం నుంచి పెద్ద ఎత్తున పొగలు రావడంతో గుర్తించిన పారిశుద్ధ్య కార్మికులు వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని... 20 అగ్నిమాపక యంత్రాలతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు. మూడో అంతస్తులో భద్రపర్చిన కొన్ని కీలక డాక్యుమెంట్లు కాలిపోయినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# హిమాచల్ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న సంక్షోభం

- ఉత్తరాఖండ్‌కు చేరుకున్న 11 మంది రెబల్ ఎమ్మెల్యేలు



**సిమ్లా :** హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం మరింత ముదిరింది. ఈ క్రమంలోనే రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు మద్దతుగా నిలిచి సస్పెన్షన్‌కు గురైన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సహా మొత్తం 11 మంది ఉత్తరాఖండ్ చేరుకున్నారు. వీరంతా శనివారం బీజేపీ పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్ రిషికేశ్ సమీపంలోని ఓ హోటల్‌కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మరికొన్ని రోజుల్లో వీరితో మరికొంత మంది నాయకులు వచ్చి చేరవచ్చని తెలుస్తోంది. ఈ విధంగా చూస్తే మరికొన్ని రోజుల్లో హిమాచల్ ప్రదేశ్ సీఎం మార్పు ఖాయమని అనిపిస్తోంది. అయితే బడ్జెట్‌పై ఓటింగ్‌కు దూరంగా ఉన్న ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజిందర్ రాణా, సుధీర్ శర్మ, ఇందర్ దత్ లఖన్‌పాల్, దేవీందర్ కుమార్ భుత్తు, రవి ఠాకూర్, చెతన్య శర్మలను హిమాచల్ అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పఠానియా బహిష్కరించారు. వీరంతా రాజ్యసభ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీకి వ్యతిరేకంగా ఓటు వేశారు. మరోవైపు ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు హోషియార్ సింగ్, కెఎల్ ఠాకూర్, ఆశిష్ శర్మ కూడా ఫిబ్రవరి 27 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి సపోర్ట్ తెలిపారు. మరోవైపు బీజేపీ ఇక్కడి ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తోందని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖూ అన్నారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని సుఖ్వీందర్ సింగ్ సుఖూ శుక్రవారం ఆరోపించారు. కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలను సీఆర్‌పీఎఫ్ రక్షణలో ఉంచుకుంటున్నారని అన్నారు. ఆ క్రమంలో కాంగ్రెస్ తిరుగుబాటు ఎమ్మెల్యేలను కట్టుదిట్టమైన భద్రతలో ఉంచడం ద్వారా వారు విచారంగా ఉన్నారని సుఖూ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఇలా ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు.

ఎమ్మెల్యేలతో వ్యాపారం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. అంతేకాదు వారిని సొంత రాష్ట్రానికి తిరిగి రావాలని వారి కుటుంబ సభ్యులు ఒత్తిడి చేస్తున్నారని సుఖ్వీందర్ సింగ్ సుఖూ తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లోని అధికార కాంగ్రెస్ పార్టీలో సంక్షోభం కొనసాగుతున్నది. కాంగ్రెస్ రెబల్స్ ఎమ్మెల్యేలతో సహా 11 మంది శాసనసభ్యులు బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌కు చేరుకున్నారు. హర్యానా నంబర్ ప్లేట్‌తో కూడిన బస్సు శనివారం ఉదయం రిషికేశ్‌లోని తాజ్ హోటల్‌కు చేరుకున్నది. కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు, స్వతంత్ర ఎమ్మెల్యేలు ఈ బస్సు నుంచి దిగారు. హిమాచల్ ప్రదేశ్‌లోని అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు ఇంకా ముగియలేదన్న సంకేతాలు ఇచ్చారు. మరోవైపు హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు రెండు రోజుల కిందట ఢిల్లీకి వెళ్లారు. కాంగ్రెస్ అధిష్టాన పెద్దలను ఆయన కలిశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి, లోక్‌సభ ఎన్నికలపై నివేదికలు ఇచ్చారు. అయితే రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసిన అరుగురు కాంగ్రెస్ రెబల్స్ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలో చేర్చుకోవడంపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.


కలలకు
రెక్కలు